0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 260 విశాఖపట్నం, 01 ఆగస్టు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

అందుబాటులోకి అయోధ్య రామ దర్శనం

కోట్లాది మంది భక్తులు ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం ఇప్పటికే వెలువ డింది. ఈ మేరకు 2024 జనవరి 14 లేదీన మకర సంక్రాంతి రోజున ఆలయాన్ని ప్రారంభిం చనున్నట్లు రామ మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. అయో ధ్యలో నిర్మిస్తున్న రామమందిరం ప్రవేశం కోసం నిర్మించిన కొత్త 'రామపథ' రహదారిని ఆదివారం భక్తుల కోసం తెరిచారు. రామమందిర నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు గాను ఇప్పటి వరకు వాడుతున్న రోడ్డును ఆదివారం నుంచి మూసివేసి కొత్తగా నిర్మించిన రాంపత్ రోడ్డును ప్రారంభించారు. ఇక దీంతో రాంలల్లా విగ్రహాన్ని చూడాలంటే ఈ దారిలోనే వెళ్లాలి. ఇక, ఈ మార్గాన్ని 100 మీటర్ల వెడల్పు, 800 మీటర్ల పొడవుతో నిర్మించారు. ఈ రాంపత్ అందమైన ఎర్ర రాళ్లతో నిర్మించబడింది. దీనికోసం సుమారు రూ.40 కోట్లు వెచ్చించారు. ఇంత భారీ ఖర్చుతో ఈ రహదారిని నిర్మించి, రహదారి పొడవునా భక్తులకు తాగునీరు, విశ్రాంతి స్థలం, వైద్య వంటి ఏర్పాట్లు చేశారు. వచ్చే ఏడాది పరివర్తన సమయంలో, రాంలాల్లా ప్రతిష్ఠించబడతారు. ఆ తర్వాత భక్తులను

(మిగతా 2లో)

నాలుగు కులాలను ఓబీసీలో చేర్చడమే నా ధ్యేయం : జీవీఎల్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి మరో బీసీ నాలుగు కులాలను కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జాబితాలో చోటుకల్పించనుంది. ఏపీలో బీసీ జబితాలో చోటు దక్కినప్పటికీ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో అధిక సంఖ్యలో నివసిస్తున్న కళింగ వైశ్య, సొండి, శిష్టకరణ, ఆరవ కులాలవారు కేంద్రప్రభుత్వ ఓబీసీ జాబితాలో లేరు. అందువల్ల ఎన్నో ఏళ్లుగా తగిన ప్రయోజనాలు పందలేకపోతున్నారు. వీరి ఆవేదనని పలుమార్లు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అంతే కాకుండా నవ్యాంధ్ర సొండి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సెమలపురి కొటేశ్వరచెదిరి గత ఏడాది నవంబర్ నెల నుంచి ఈ విషయమై ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. బీసీ డిగా ఉన్న తమను ఓబీసీ జాబితాలో చేర్చాలని గత ఏడాది నవంబర్ 22, ఈ ఏడాది ఏప్రిల్ 10, జూన్ 21న వినతిపత్రాలను అందజేశారు. ఇదే విధంగా శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె అనూష పట్నాయక్, కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు ప్రభుత్వ పెద్దలకు వివిధ సందర్భాల్లో కలిసి వినతులను సమర్పించారు. వీటన్నిటిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (బీసీ సంక్షేమ శాఖ) గురువారం (ఈనెల 26న) కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ కు ఈ లేఖను రాసి ఈ బీసీ

(మిగతా 2లో)

రాయలసీమలో రాజుకుంటున్న రాజకీయం

చంద్రబాబు పర్యటనకు ముందు వైసీపీ సవాల్

ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది.. కానీ, ఏపీలో మాత్రం ప్రధాన పార్టీలన్నీ తగ్గేదేలే అంటూ పొలిటికల్ స్పీడును పెంచాయి.. అధికార పార్టీ వైసీపీ సహా.. ప్రతిపక్ష పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ.. ఇప్పటినుంచే ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ రాజకీయాలను హీటెక్కిస్తున్నాయి. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరో పర్యటనకు సిద్ధమవుతున్నారు. రేపటినుంచి (ఆగస్టు 1) చంద్రబాబు రాయలసీమలో క్షేత్ర స్థాయిలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలనతోపాటు టీడీపీ నాయకులతో సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ విస్తరణ, కార్యకర్తల్లో ఉత్సాహం నింపడం, పలు వ్యూహాల్లో భాగంగా చంద్రబాబు పర్యటించనున్నట్లు సమాచారం. అయితే, చంద్రబాబు పర్యటన

(మిగతా 2లో)

నేడు సీఎం వైఎస్ జగన్ విశాఖ పర్యటన

విశాఖలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): మంగళవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి విశాఖ చేరుకోనున్న సీఎం, ముందుగా కైలాసపురం పార్కు ఆసుపత్రి సమీపంలో ఇనార్బిట్ మాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారు, అనంతరం హై-టీలో పాల్గొంటారు. అదే ప్రాంగణంలో జీవీఎంసీకి చెందిన 50 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆ

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి మచ్చతెచ్చిన వాలంటీర్ వ్యవస్థ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దేందుకు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. నేడు వృద్ధురాలిని దబ్బుకోసం హత్యచేసిన వాలంటీర్ వల్ల జగన్మోహనరెడ్డి వ్యవస్థకు మచ్చ తెచ్చారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. వాలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన నేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై ఇటీవల దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటన చోటుచేసుకోవడం జగన్మోహనరెడ్డికి తలనొప్పిగా మారిందని చెప్పొచ్చు.

వృద్ధురాలిని హతమార్చిన వాలంటీర్

జీవీఎంసీ 95వ వార్డు, సుజాతనగర్ 80 ఫీట్ రోడ్డు హత్య. వరలక్ష్మి అనే వృద్ధ మహిళను బంగారం కోసం హత్య చేసిన వాలంటీర్ వెంకట్ పురుషోత్తపురంలో వాలంటీరుగా విధులు నెలరోజుల క్రితం మృతురాలి కొడుకు వద్ద పుడ్ కోర్ట్ లో పని నిమిత్తము చేరిన హంతకుడు వెంకట్ మృతురాలు వయసు సుమారు 72 సంవత్సరాలు సుమారు

(మిగతా 2లో)

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లాలో అర్హుల ప్రాంతంలో ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎదురుగా 221 నెంబరు గల పోలింగ్ స్టేషన్ వద్ద ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వే పై స్థానికంగా అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ భాద్యతగా

(మిగతా 2లో)

వీళ్లిద్దరి కోరికలు తీరేనా ?

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): కీలక పోర్ట్ ఫోలియోలతో మొదటి సారి ఎమ్మెల్యే గానే కేబినెట్ బెర్త్ పదవి దక్కుంచుకున్న యువ మంత్రి అనగానే గుర్తొచ్చే పేరు అమర్ నాథ్ నే. ఇప్పటికీ అమర్ వయసు 38 సంవత్సరాలే. తాత ఎమ్మెల్యే, తండ్రి మంత్రి అయినా అనేక ఆటు పోట్లు తట్టుకుని కుటుంబ రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టిన అమర్ కు మొదటినుంచి ఎంపీ కావాలన్నది కోరిక ఆట. అమర్ ఆసక్తి తో పాటు సామాజిక వర్గ సమీకరణల నేపథ్యంలో 2014 లోనే అనకాపల్లి ఎంపి గా బరిలోకి దిగినా అవంతి శ్రీనివాస్ చేతిలో ఓటమి పాలవడంతో తన కోరిక నెరవేరలేదు. ఆ అసంతృప్తి తో నే మళ్ళీ ఎంపి గా పోటీ చేయాలని అనుకున్నా మళ్లీ మారిన సమీకరణాల తో 2019 లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ కి పోటీ చేయాల్సి వచ్చింది. ఈసారి అమర్ నెగ్గడం, రెండున్నరేళ్ల తర్వాత జరిగిన మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ లో భారీ పరిశ్రమలు, పెట్టుబడులు, మౌళిక సదుపాయాలు, వాణిజ్యం తో పాటు ఐటీ లాంటి కీలక పోర్ట్ ఫోలియో లతో కేబినెట్ పదవి దక్కించుకోవడం తో ఇక అమర్ అనకాపల్లి అసెంబ్లీ లో స్థిరపడిపోయాడన్న అభిప్రాయం అందరిలో నెలకొంది.

అమర్ కోరిక కు సానుకూలంగా అధిష్టానం అయితే రాజకీయాలు ఎప్పుడు ఎలాంటి షేప్ తీసుకుంటాయో తెలియదు కదా. ప్రస్తుతం అమర్ 2024

(మిగతా 2లో)

సీతమ్మధారలో రూ 27 కి ఇంటి పన్నా ...?

అదే జోన్ 3 ఆర్ .ఐ. మేడం గారు టాలెంట్...

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): కోట్ల రూపాయలు విలువ చేసే మహావిశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ధనికులు ఉండే ప్రాంతం అది. పరిధిలో కలిసిన మారుమూల అటువంటి ప్రాంతంలో గజం లక్షలలో ప్రాంతాలు కాదవి. విశాఖ నడిబొడ్డున ఉంటే. అక్కడ నిర్మాణం చేసిన జ+1 ఇంటికి మాత్రం కేవలం 27 రూపాయలు మాత్రమే ఇంటి పన్ను వేస్తున్నారు. ఇది వాస్తవం అనుకుంటే కాదు కాదు అనే ప్రజానీకం నగరంలో ఉండొచ్చు కానీ ఇది వాస్తవమే. మారుమూల పల్లెటూరులో గాని గిరిజన గ్రామాలలో గాని వాస్తవానికి ఇటువంటి ఇంటి పన్ను ఉండదేమో కానీ చేతివాటం తెలిసిన మహావిశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లోని జోన్ 3లో రెవెన్యూ యంత్రాంగంలో ఉన్న రెవెన్యూ అధికారిణి వల్ల మాత్రం ఇటువంటి మాయాజాలాలు మరెన్నో మరెన్నో అవుతున్నాయి.. జోన్ 3లో ఉన్న రెవెన్యూ అధికారిణి చేతివాటం ఇప్పటికి విశాఖ సమాచారం పత్రిక బయటపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె చేస్తున్న మరిన్ని అవినీతి కార్యకలాపాలు బయటపడ్డాయి. అందులో ఒకటి ఈ ఇంటి పన్ను. సాధారణంగా తక్కువ భరీదు ఉన్న ప్రాంతాలలో అధికంగా రేట్లు వడ్డించి మరీ జీవీఎంసీకి అధిక ఆదాయం తెచ్చేలనే పుట్టుకత ఉన్న రెవెన్యూ అధికారులు ఉంటారు.

కానీ జోన్ 3 రెవెన్యూ అధికారులు ఇందుకు భిన్నం. ఆమె జేబు నిండితే చాలు. ఇలా ఎవరైనా కొత్తగా దరఖాస్తు తో వచ్చారంటే వారితో మాట కలిపి నిబంధనలకు విరుద్ధంగా అయినా తమ జేబులో నిండే విధంగా రెవెన్యూ అధికారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. దీంతో జోన్ పరిధిలో రెవెన్యూ రాకపోగా అధికారులు జేబులు మాత్రం పుష్కలంగా నింపుకుంటారు. ఇటువంటి 27 రూపాయల వ్యవహారాలు సాగించిన సామర్థ్యత ఒక్క ఆ రెవెన్యూ అధికారికి మాత్రమే ఉంది. ఇవి ఇప్పుడు పనిచేస్తున్న అధికారిణి వేసినవి కాకపోయినా గతంలో వేసిన వాటిని పునరుద్ధరించవలసిన అవసరం జంపు చేయాల్సిన అవసరం ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు పైనే ఉంది. దీనికి బాధ్యత వహించాల్సినవి రెవెన్యూ అధికారితో పాటు అడ్మిన్ మరియు జోన్3 మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు కానీ వీరెవ్వరికీ ఆ అవకాశం లేకుండా చేస్తున్నది రెవెన్యూ అధికారి అని విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే ఈ విషయంలో భారీ మొత్తం చేతులు మారినట్లు తెలుస్తోంది. కానులకు కక్కుర్తి పడి ఇటువంటి పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా వెలుగులోకి తెచ్చారంటే చాలు ఆ పత్రిక ప్రతినిధులపై కూడా అభాండాలు వేస్తారు. వారు మమ్మల్ని డబ్బులు అడిగారు ఇవ్వలేదని ఇలా వార్తలు రాస్తున్నారని ఉన్నతాధికారులు ముందు చెప్పడం పరిపాటయ్యింది ఈ స్థాయి అధికారులకు అంతేకానీ వారు అవినీతికి పాల్పడ్డారు అన్న విషయం ఎక్కడ బయటకు రానివ్వరు.

ఇటువంటి అవినీతి బాగోతాలను మరిన్ని వెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం విశాఖ సమాచారం తెలుగు దినపత్రిక చేస్తుంది.

(మొదటి పేజీ తరువాయిలు)

అందుబాటులోకి అయోధ్య రామ దర్శనం

ఆలయంలోకి అనుమతిస్తారు.

రామాలయ నిర్మాణంలో భాగంగా ఈ ఏడాది అక్టోబరు నాటికి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తి అవుతుందని అధికారులు వెల్లడించారు.. నాలుగు అంతస్తుల ఆలయంలో గ్రౌండ్ ఫ్లోర్‌ను పూర్తిగా రామ కథ కోసం ప్రత్యేకించి కేటాయించ నున్నట్లుగా వెల్లడించారు. ఇక ఆలయానికి ఉన్న మూడు ద్వారాలు, గోపురానికి బంగారు పూత ఏర్పాటు చేయనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం ఐదు మండపాలు ఉంటాయి. 360 అడుగుల పొడవు, 235 అడుగుల వెడల్పుతో నిర్మాణం జరుగుతుంది. ఈ ఆలయ నిర్మాణం కనీసం వెయ్యి సంవత్సరాల పాటు నిలుస్తుందని వెల్లడించారు.

నాలుగు కులాలను ఓబీసీలో చేర్చడమే నా ధ్యేయం : జీవీఎల్

కులాలను ఓబీసీ జాబితాలో చోటు కల్పించాలని సిఫార్సు చేశారు. దీంతో సాండి, శిష్టకరణ, కళింగ వైశ్య, ఆరవ ప్రతినిధులంతా హర్ష వ్యక్తం చేస్తున్నారు. తమ కల ఫలించే రోజు వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వానికి రుణపడి ఉన్నాం:

తమ కులానికి ఓబీసీ జాబితాలో చోటు దక్కే తరుణం రావడం ఆనందంగా ఉందని నవ్యాంధ్ర సాండి కుల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెమలపురి కోటేశ్వరచెదిరి తెలిపారు. ఈ విషయం లో ప్రభుత్వానికి రుణపడి ఉన్నామని అన్నారు.

రాయలసీమలో రాజుకుంటున్న రాజకీయం

ప్రారంభం కాకముందే అధికార పార్టీ వైఎస్ఆర్‌సీపీ నుంచి విమర్శలు మొదలయ్యాయి. రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టని చంద్రబాబు.. రాయలసీమ ప్రాజెక్టుల పరిశీలన ఎలా చేస్తారంటే రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. అసలు రాయలసీమకు ద్రోహం చేసింది చంద్రబాబు అంటూ ఫైర్ అయ్యారు. క్షేమంగా ఉన్న అనంతపురం జిల్లాలో చంద్రబాబు అడుగుపెడితే క్రామం వస్తుందంటూ ప్రకాష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి రాయలసీమలోని ప్రాజెక్టుల పరిశీలనకు రానున్న చంద్రబాబు.. మూడో తారీఖు ఉమ్మడి అనంతపురం జిల్లాలో బైరవానితిప్ప, హంద్రీనీవా కాలువ, పేరూరు డ్యామ్, కియా పరిశ్రమలను సందర్శించనున్నారు. కాస్తో.. కూస్తో వర్షాలు పడుతున్న అనంతపురం జిల్లాలో చంద్రబాబు పర్యటిస్తే వర్షం కూడా వెనక్క పోతుందన్నారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకుని చంద్రబాబు అనంతపురం జిల్లాకు రావద్దంటూ రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ జిల్లాల్లో చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పొలిటికల్ హీట్ నెలకొంది. చంద్రబాబు రాయలసీమలో అడుగుపెడితే అడ్డుకుంటామని ఇప్పటికే కొంతమంది హెచ్చరించారు. దీంతో అనంతపురం జిల్లా పోలీసులు చంద్రబాబు పర్యటన వివరాలు తెలుసుకుంటున్నారు.. కాగా.. ఇప్పటికే ఆయన పర్యటించే ప్రాంతాల రూట్ మ్యాప్, తదితర వివరాలను పరిశీలించిన పోలీసులు తదుపరి చర్యలు, బందోబస్తు తదితర విషయాలను చర్చిస్తున్నారు.

నేడు సీఎం వైఎస్ జగన్ విశాఖ పర్యటన

తర్వాత అక్కడి నుంచి బయలుదేరి సిరిపురంలోని ఏయూ క్యాంపస్‌కు చేరుకుంటారు. ఎలిమెంట్ ఫార్మా ఇంక్యుబేషన్ సెంటర్, బయో మానిటరింగ్ హబ్‌తో సహా ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన భవనాలను సీఎం లాంఛనంగా ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులతో సీఎం ఇంటరాక్ట్ అవుతారు. కార్యక్రమం తర్వాత అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి మచ్చతెచ్చిన వాలంటీర్ వ్యవస్థ

పది గంటల సమయంలో హత్య చేసి బంగారంతో ఉడాయించినట్లు తెలిసింది. హంతకుణ్ణి సిసి పుటేజ్ ఆధారంగా అతి స్వల్ప వ్యవధిలో హంతకుడిని పట్టుకున్న పెందుర్తి పోలీసులు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతురాలిని కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

తమ ఓటు నమోదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వీఎంఆర్ఏడీఏ బాస్కర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు వెంకట్రేర్లు, రామ్మోహన రావు , బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్ తదితరులు పాల్గొన్నారు.

వీళ్లిద్దరి కోరికలు తీరేనా ?

పోటీ పై ఆసక్తికర చర్చ లు జరుగుతూ ఉన్నాయ్. అమర్ కేబినెట్ లో కీలక మంత్రి కాబట్టి మళ్లీ అవకాపల్లి నుంచే పోటీ చేస్తారన్న చర్చ ప్రధానంగా సాగుతోంది. మొదట్లో యలమంచిలి, పెందుర్తి, గాజువాక లాంటి నియోజక వర్గాలలో ఒకదాని నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగినా ఒక కేబినెట్ మంత్రిగా తన నియోజకవర్గాన్ని మార్చుకోవాల్సి వచ్చిందన్న చర్చ నెగటివ్ సంకేతాలను పంపే అవకాశం ఉందని అనకాపల్లి ఆఫీసుల్లో నుంచే పోటీ చేసేలా సిద్ధంగా ఉండాలని అమర్ కు కూడా అధిష్టానం చెప్పిందట. అదే సమయంలో అవకాశం ఉంటే తనకు ఎంపి గా పోటీ చేసే అవకాశాన్ని పరిశీలించాలని అమర్ తన పరకాల కోరిక ను కూడా అధిష్టానం ముందు ఉంచారట. మొదట దానికి అంగీకరించకపోయినా ప్రస్తుతం అదిశగా కూడా వైసిస్సార్సీపీ ఆలోచిస్తుందట.

డ్రాపౌట్స్ ఉండకూడదు

విజయనగరం: బడి వయసు పిల్లలందరూ ఖచ్చితంగా బడిలో ఉండాల్సిందేనని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఏ ఒక్కరు కూడా చదువు మానేసి, ఇంటిపట్ట ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేశారు. వయసు ఎక్కువగా ఉన్న వారు, ఓపెన్ స్కూల్ ద్వారా అయినా చదువు కొనసాగించేలా చూడాలన్నారు. వలంటీర్ల ఎడుకేషన్ సర్వే వెంటనే పూర్తి చేయాలని, డ్రాపౌట్ ఎక్కడైనా ఉంటే ఆగస్ట్ 5 లోగా వారిని విద్యా సంస్థల్లో చేర్చాలని ఆదేశించారు.

జగనన్న సురక్ష, ఎడ్యుకేషన్ సర్వే, గడప గడపకు మన ప్రభుత్వం, ప్రాధాన్యత భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం, గృహనిర్మాణం, వ్యాధుల నియంత్రణ, అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఉచిత సేవల రిజిస్ట్రేషన్ సోమవారంతో ముగిసిందని కలెక్టర్ చెప్పారు. రేపటి నుంచి ఉచిత సేవలు ఉండవని అన్నారు. సెంటింగ్ ఏమైనా ఉంటే వెంటనే అప్లోడ్ చేయాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం పనులను మంజూరు చేసిన వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అన్ని చిన్న చిన్న పనులేనని, బిల్లులు కూడా వెంట వెంటనే మంజూరు అయిపోతున్నాయని చెప్పారు. ఈ పనుల విషయంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంకా 250 పనులు ప్రారంభించాల్సి ఉందని చెప్పారు.

ప్రాధాన్యత భవనాల నిర్మాణం పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఇప్పటికే ఆలస్యం అయ్యిందని, నిర్మాణం పూర్తి అయిన సచివాలయం, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్ల భవనాలను, ఇతర సెంటింగ్ పనులు పూర్తి చేసి, వారం రోజుల్లోగా సంభందిత శాఖలకు అప్పగించాలని ఆదేశించారు. అప్పగించిన వాటిని అయా శాఖల అధికారులు వెంట వెంటనే ప్రారంభించాలని అన్నారు. వివిధ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్న భవనాలను నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా, అసంతృప్త వినతులపై సమీక్షించారు. వారి సమస్యలను పరిష్కరించి సంతృప్తి పరచాలని సూచించారు. జాయింట్ పిర్యాదులకు సంభందించి మండల స్థాయి కమిటీలు దృష్టి పెట్టాలని సూచించారు. జగనన్న కాలనీలను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. హౌసింగ్ అధికారులతో పాటు, ఎంపీడీలు కూడా దృష్టి పెట్టాలని సూచించారు. 25 ఇళ్ళ కంటే ఎక్కువ ఉన్న జగనన్న కాలనీల్లో స్వాగత ఆర్చ్ ల నిర్మాణాలకు రెండు రోజుల్లో నవరించిన అంచనాలను పంపించాలని ఆదేశించారు. లే అవుట్ల్ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఓటీఎస్ పథకానికి సంభందించి, పెండింగ్ డాక్యుమెంట్లు పచ్చాయని, వెంటనే లభ్దిదారులను పిలిచి రిజిస్టర్ చేయాలని చెప్పారు. మలేరియా తదితర వ్యాధుల నివారణకు గట్టి చర్యలు తీసుకోవాలని, వైద్యారోగ్య శాఖాధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డియార్వో ఎం.గణపతిరావు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , ఆర్డీవోలు, మండల ప్రత్యేకాధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్లో టెన్త్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన బీటీ జగదీశ్వరరావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 85 వ వార్డ్ కొండయ్య వలస గ్రామంలో ఉన్న శ్రీ విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్ టెన్త్ క్లాస్ స్కూల్ టాపర్స్ ముగ్గురు విద్యార్థులకు ఇన్ఫోటెక్ సొల్యూషన్ ప్రైవేట్ జీకే రాజు స్కూల్స్ చేసినవి మినిలన స్కూల్ టాపర్స్ ఎనిమిది మంది విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రొత్సాహక బహుమతులను ముఖ్యఅతిథి స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ కోపరేటివ్ కన్ప్రూమర్ స్టోర్స్ అధ్యక్షులు బీటీ జగదీశ్వరరావు చేతుల మీదగా అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి మార్కులు ఎక్కువ తెచ్చుకోవడమే కొలబద్ద కాకుండా క్రమశిక్షణ విజ్ఞానం క్రీడలో కల్చరల్ జనరల్ నాలెడ్జి లో ప్రతిభ చూపించే ఉత్తమ మార్కులు తీసుకొచ్చే స్కూలు యాజమాన్యమే ఉత్తమ స్కూలు అదే విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్ అని అన్నారు ఈ స్కూల్ నుండి ఎంబిబిఎస్ చదువుకునే అర్హికంగా వెనకబడే విద్యార్థులకు నేను సహకరిస్తానని అన్నారు.

జీకే రాజు మాట్లాడుతూ ఆగనంపూడి కొయ్య కాంప్లెక్స్ లో ఇన్ఫోటెక్ సొల్యూషన్ సంస్థ ఇటీవల పెట్టడం జరిగిందని ఉత్సాహం ఉన్న విద్యార్థులు గాజువాక సిటీ వెళ్లకుండా వాళ్ళకి అందుబాటులో వైపుణ్యం గల ఫ్యాకల్టీని పెట్టి నవపడం జరుగుతుందని మా సంస్థ తరపున టెన్త్ క్లాసు మొత్తం మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులు అందజేస్తున్నామని ఈ ప్రాంత విద్యార్థులు వారి అభిరుచుల మేరకు వివిధ రకాల కోర్సులు మా దగ్గర ఉన్నాయని వారు చేరాలని అన్నారు

విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కివి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ అగనంపూడి హరిక్లచర్ సొసైటీ అధ్యక్షుడు నెల్లి శ్రీనివాసరావు ఈఓఎస్ కన్వినర్ పెందుల వరహాలు స్కూలు ప్రిన్సిపాల్ కే పద్మావతి స్కూలు ఉపాధ్యాయులు ఆర్ శ్రీరాములు కే రాజ్ రవి కుమార్ ప్రసన్న దేవిక ప్రసన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు చే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

వెల్లువెత్తిన వినతులు... సావధానంగా విన్న జిల్లా కలెక్టర్

విజయనగరం: కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రజావినతుల కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి వినతులు వచ్చాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి గ్రీవెన్స్ విభాగానికి 407 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్, ట్రైనీ కలెక్టర్ వెంకట్ సహదత్ నాగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్‌లు పద్మలత, సుందరున దొర, సూర్యనారాయణ తదితరులు వినతులు స్వీకరించి ఆయా వినతుల పరిష్కారంకోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఉదయం 11 గంటల నుంచి 2.30 గంటల వరకు జిల్లా అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాష్ట్ర ఓఐసి కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర పీరన్న గ్రీవెన్స్ సెల్‌లో జిల్లా కలెక్టరుకు కలసి ఓటిసిల సమస్యలపై వినతిపత్రం అందించారు. వాటిని పరిశీలించి పరిష్కారానికి ప్రయత్నిస్తామని కలెక్టర్ చెప్పారు.

జిల్లాలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని పేర్కొంటూ ఆర్మీ అధికారులు గురుచరణ్ సింగ్ రతీధావా, వినయ్ కుమార్ లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టరును కలసి జ్ఞాపికను బహూకరించారు. అన్ని ప్రభుత్వ శాఖలు పూర్తి సహకారం అందించడం వల్లే ర్యాలీ ఎలాంటి సమస్యలు లేకుండా పూర్తిచేయగలిగామన్నారు.

రూ.1000 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం

శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నేడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిన్ని చర్యలు చేపట్టారు. ఈ మేరకు విశాఖ నగరంలో సుమారు 1000 కోట్ల రూపాయల వివిధ అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 600 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కైలాసపురం లో నిర్మించనున్న ఇనార్బిట్ మాల్ కు ముఖ్యమంత్రిశంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదేవిధంగా జీవీఎంసీకి సంబంధించి సుమారు 138 కోట్ల రూపాయల వేయడంతో చేపట్టనున్న మూడు ప్రాజెక్టులకు ఏం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇందులో 106 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద అనకాపల్లి విశాఖపట్నం నగరంలోని వివిధ ప్రాంతాలకు తాగునీటిని అందించే పథకం, 16 కోట్ల రూపాయలతో విశాఖ నగరంలో ప్రధాన తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిన్ని చర్యలు చేపట్టారు. ఈ మేరకు విశాఖ నగరంలో సుమారు 1000 కోట్ల రూపాయల వివిధ అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 600 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కైలాసపురం లో నిర్మించనున్న ఇనార్బిట్ మాల్ కు ముఖ్యమంత్రిశంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదేవిధంగా జీవీఎంసీకి సంబంధించి సుమారు 138 కోట్ల రూపాయల వేయడంతో చేపట్టనున్న మూడు ప్రాజెక్టులకు ఏం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇందులో 106 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద అనకాపల్లి విశాఖపట్నం నగరంలోని వివిధ ప్రాంతాలకు తాగునీటిని అందించే పథకం, 16 కోట్ల రూపాయలతో విశాఖ నగరంలో ప్రధాన తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరిన్ని చర్యలు చేపట్టారు. ఈ మేరకు విశాఖ నగరంలో సుమారు 1000 కోట్ల రూపాయల వివిధ అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 600 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కైలాసపురం లో నిర్మించనున్న ఇనార్బిట్ మాల్ కు ముఖ్యమంత్రిశంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదేవిధంగా జీవీఎంసీకి సంబంధించి సుమారు 138 కోట్ల రూపాయల వేయడంతో చేపట్టనున్న మూడు ప్రాజెక్టులకు ఏం జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇందులో 106 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద అనకాపల్లి విశాఖపట్నం నగరంలోని వివిధ

ఉన్నాయి

ఆ హబ్....

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవిష్కర్తలుగా, భవిష్యత్ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే వేదికగా ఆ హబ్ తీర్చిదిద్దారు. ఇంజనీరింగ్ కళాశాలలో 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ 21 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. దీనిలో ఇప్పటికే 121 స్టార్టప్ పనిచేస్తూ వీటిలో 114 వరకు ఆర్థిక వనరులను సృష్టించి స్థాయికి చేరుకున్నాయి.

ఎలిమెంట్.....

ఫార్మా ఇంక్యుబేషన్, బయోలాజికల్ మానిటరింగ్ హబ్ ఎలిమెంట్ను ఏర్పాటు చేసారు. దాదాపు 55 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫార్మా, బయో, జినోమిక్స్ ఇంక్యుబేషన్, టెస్టింగ్ ల్యాబ్ లాంటి దీనిని దాదాపు 44 కోట్ల రూపాయలతో దీనిని ఏర్పాటు చేసారు. ఔషధ రంగంలో స్టార్టప్ ఇన్వేషన్ ని ప్రోత్సహించే విధంగా ఎలిమెంట్ ఏర్పాటు చేసారు.

ఆల్గారిథం....

ఆంధ్రవిశ్వవిద్యాలయం డిజిటల్ జోన్, స్టార్ట్ క్లాసూం కాంప్లెక్స్‌ను ఆల్గారిథం పేరు పెట్టారు. ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ 35 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించడం జరిగింది. ఈభవనంలో 250 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన సెమినార్ హాల్లు 2, స్టార్ట్ క్లాస్ రూమ్లు 15, ఆడ్మిన్ పరీక్షల నిర్వహణకు ఉపయుక్తంగా 500 కంప్యూటర్లతో కూడిన ఒక పూర్తి అంతస్తును కలిగి ఉంది.

ఏయూ సిఐ....

ఆంధ్రయూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూ సిబి)ని ఏయూ అభివృద్ధిట్కి అనుకుని ఏర్పాటు చేసారు. 25వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మాణానికి రూ 15 కోట్లు ఖర్చుచేసారు. ఐబిఎం విశాఖపట్నంతో అనగాహన ఒప్పందం చేసుకుని ఏయూ సిబి నుంచి ఎంబిఏ కోర్సును నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ బిజినెస్, అనలిటిక్స్ రంగాలలో బ్యాచిలర్, పీజీ కోర్సులకు ఈ కేంద్రంలో నిర్వహిస్తారు.

ఏయూ-అవంతి ....

ప్రీప్రోడ్డులో ఏయూ%--%అవంతి ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ హబ్ ని 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసారు. తొలి దశలో దాదాపు రూ 11 కోట్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేసారు. అవంతి ఫౌండేషన్తో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా మెరైన్ ఫార్మింగ్ రంగంలో నైపుణ్య శిక్షణ, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను ప్రోత్సహించే దిశగా ఈ కేంద్రం సేవలు అందిస్తుంది.

పంచాంగం
మంగళవారం 01-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షఋతువు
అధిక శ్రావణ మాసం
తిథి : శు. పూర్ణిమ రా. 12.42
నక్షత్రం : ఉత్తరాషాఢ సా. 05.08
వర్జ్యం : రా. 08.51 ల 10.21

తూర్పు కాపు నాయకుల అధ్వర్యంలో ఎంపి జీవీఎల్ కి ఘనంగా సత్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటివల రాజ్యసభ లో తూర్పుకాపులకు ఉత్తరాంధ్ర మినహా మిగతా పది జిల్లాలో ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని మాట్లాడి ఓబీసీ రిజర్వేషన్ కోసం కృషి చేస్తున్న జి వి ఎల్ నరసింహారావుకి తూర్పు కాపు సామాజిక వర్గం అధ్వర్యంలో విశాఖలో ఎంపి జీవీఎల్ క్యాంప్ కార్యాలయం దగ్గర ఉత్తరాంధ్ర తూర్పు కాపు అధ్వర్యంలు గొల్ల శ్రీనివాస నాయుడు మరియు గాజువాక బి.జే.పి కన్వినర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్వర్యంలో తూర్పు కాపు నాయకులు సత్కారం చేశారు . ఈ సందర్భంగా గొల్ల వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తరహా మిగతా జిల్లాలో ఆంధ్ర రాష్ట్రం అంతటా తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించడంకు ఎంపి జి వి ఎల్ నరసింహా రావు గతంలో సంబంధిత కేంద్రమంత్రి మినిష్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ డా . వీరేంద్ర కుమార్ మరియు జాతీయ బిసి కమిషన్ హన్స్ రాజ్ గంగారాం ఆహిర్ దగ్గరకు తూర్పు కాపు సంఘం నాయకులను తీసుకొని వెళ్లి వారి సమస్య వివరించారని,న్యాయం చేస్తానని హామీ ఇచ్చి జూలై నెల 26వ తేదీన రాజ్యసభ లో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టి లో పెట్టి రాబోయే రోజులలో జాతీయ బిసి కమిషన్ ఆంధ్ర రాష్ట్రం లో పర్యటించే విదంగా కృషి చేసిన ఎంపి జి వి ఎల్ నరసింహారావుకి తూర్పు కాపు జాతి ఋణపడి ఉంటుందని అన్నారు . ఈ కార్యక్రమంలో తూర్పుకాపు సంఘం నాయకులు బలగ సుధాకర్, రెడ్డి వెంకటరమణ, కళ్యాణం గోపి ,బంగ్లెడ్డి రామజోగి,సేనాపతి మహేష్,గణేష్, జలకర్ర.భవనేశ్వర్ , గంగాధర్, లక్కర నాయుడు,సంజీవ్ నాయుడు, పిన్నింటి.రమణ, అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన అత్యున్నత న్యాయస్థానం

ఓ వర్గానికి రిజర్వేషన్ల అంశం మణిపూర్ లో చిచ్చు రగల్చగా, ఆ ఈశాన్య రాష్ట్రంలో తీవ్ర అల్లర్లు చెలరేగాయి. ఇప్పుడా అల్లర్లపై పార్లమెంటు అట్టుడుకుతోంది. అటు, సుప్రీంకోర్టులోనూ మణిపూర్ అంశంపై నేడు విచారణ జరిగింది.

మణిపూర్ పోలీసుల తీరుపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి రెండు వారాల సమయం ఎందుకు పట్టిందని సీజేఐ ధర్మాసనం ప్రశ్నించింది. మే 4వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పోలీసులు ఏం చేశారని నిలదీసింది. "రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే పోలీసులు ఏం చేశారు?" అంటూ మండిపడింది. విచారణ సందర్భంగా, కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, ప్రభుత్వం ఏమీ దాచిపెట్టరంలేదని స్పష్టం చేశారు. దర్యాప్తును సుప్రీంకోర్టు పర్యవేక్షించవచ్చని పేర్కొన్నారు. వాదనలు విన్న అనంతరం విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

విశాఖ సమాచారమ్

మంగళవారం 01-08-2023

అసలైన ప్రజా ప్రతినిధి

గురుకుల్ ఘోరండాకు చెందిన ఆచార్య ఒకరు జనసంఘ (పూర్వ బిజెపి) టికెట్‌పై ఎంపీ అయ్యారు, అతను ప్రభుత్వ వసతి తీసుకోలేదు..

ఢిల్లీ-6 మార్కెట్‌లోని సీతారామ్‌కు చెందిన ఆర్య సమాజ్ మందిరంలో నివసించారు. అక్కడ నుండి పార్లమెంటుకు నడవి వెళ్ళేవారు. తన జీతం మొత్తాన్ని రక్షణ శాఖకు విరాళంగా ఇచ్చారు..

ప్రతి ప్రశ్న జవాబు చెప్పడానికి ముందు పార్లమెంటులో వేదమంత్రాన్ని పఠించే మొదటి ఎంపీ ఆయనే మాత్రమే.

ఆ వేదమంత్రాలన్నీ పార్లమెంటు కార్యకలాపాల రికార్డులో నేటికీ మాడవచ్చు. గోవు వధను ఆపాలని ఆయన ఒకసారి పార్లమెంటుకు ఘెరావ్ చేశారు..

ఒకసారి ఇందిరా గాంధీ ఆ స్వామిజిని ఒక ఫైవ్ స్టార్ హోటల్‌కు ఒక సమావేశానికి పిలిచారు. అక్కడ భోజనం ప్రారంభించినప్పుడు, అందరూ బఫే కౌంటర్ వైపు నడవడం ప్రారంభించారు. స్వామి అక్కడికి వెళ్ళలేదు. అతను తన జేబులో నుండి రెండు ఎండు రోటీలను తీసి బఫే కౌంటర్ నుండి నేలమీద కూర్చోవడం ప్రారంభించాడు..

ఇందిరా జి - "మీరు ఏమి చేస్తున్నారు మీకు ఇక్కడ ఆహారం లేదా? ఈ ఫైవ్ స్టార్ ఏర్పాట్లన్నీ ఎంపీల కోసం మాత్రమే చేయబడ్డాయి. మీరు ఇవి సేవించ కుండా ఇలాంటి ఆహారం తీసుకుంటున్నారు.."

దానికి అతను ఇలా అన్నాడు "నేను సన్యాసిని, ఎవరో ఈ రోటీలను ఉదయం భిక్షలో ఇచ్చారు. ప్రభుత్వ డబ్బుతో రొట్టె ఎలా తినగలను.."

ఇందిరాకు కృతజ్ఞతలు తెలుపుతూ, హోటల్ నుండి ఒక గ్లాసు నీరు మరియు మామిడి ఊరగాయ ముక్కను తీసుకున్నాడు. ఇందిరా జి నిరాకరించినప్పటికీ తాను తీసుకున్న వాటికి కూడా డబ్బు కూడా చెల్లించాడు..!

ఈ గొప్ప పార్లమెంటు సభ్యుడు మరియు సన్యాసి ఎవరో మీకు తెలుసా?

సన్యాసి స్వామి రామేశ్వరానంద్ జీ. హర్యానా ఆర్య సమాజ్. గోవు అంటే ప్రాణం గోప్ప గోమాత భక్తుడు..

స్వామిజీ హర్యానాలోని కర్నాల్ నుండి ఎంపి గా ఎన్నికయ్యారు..

ఇలాంటి గొప్ప వాళ్ళు భారతదేశంలో చాలా మందే ఉన్నారు, కాని మేము నెహ్రూ-గాంధీ తప్ప ఇలాంటి వారి గురించి చదవలేకపోయాము. బహుశా మాకు ఎవరు కూడా బోధించబడలేదు..

మీకు ఎప్పుడైనా అవకాశం వస్తే, అలాంటి వ్యక్తిత్వా లను కూడా మీరు తెలుసుకోవాలి.

ఇలాంటి యోగులు, మునులు నడిచిన దేశం నాది..

గొప్ప బిడ్డలను కన్నది నా తల్లి భారత మాత.

విశాఖలో 234 కోట్లతో అమృత్ మిషన్ ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, జూలై 31: విశాఖలో కేంద్ర ప్రభుత్వం అమృత్ మిషన్ కింద 234కోట్లతో మంజూరు చేసిన 8 ప్రాజెక్టులలో కొన్ని పూర్తిగా మిగిలిన ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్నాయనివిట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కౌశల్ కిషోర్ పేర్కొన్నారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమృత్ మిషన్ కింద ఎంపిక చేసిన నగరాల్లో విశాఖపట్టం ఒకటని అన్నారు. అందులో భాగంగా గ్రౌండింగ్ అయిన మొత్తం ప్రాజెక్టులకుగాను రూ.73.31 కోట్లతో చేపట్టిన 4 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. మిగిలిన ప్రాజక్టులు నిర్మాణ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే 217 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన మరికొన్ని పనులు భౌతికంగా పూర్తయినట్లు చెప్పారు. విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి 70.44కోట్లతో చేపట్టిన రెండు ప్రాజెక్టులు, 2.87 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రెండు పార్కుల నిర్మాణం పూర్తయినట్లు మంత్రి తెలిపారు.

అమృత్ మిషన్ ప్రాథమికంగా 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకు 5 ఏళ్ళ కాలవ్యవధితో పూర్తిచేయాలన్న లక్ష్యంతో ప్రాణాళికను నిద్దం చేసినట్లు మంత్రి తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టిన కొన్ని ప్రాజెక్టులు భూ వివాదాలల్లో చిక్కుకున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు, ఇతర శాఖల నుంచి అనుమతులుపొందడంలో జరిగిన జాప్యం, కోవిడ్ 19 లాక్‌డౌన్ వంటి పలు కారణాల వలన ప్రాజెక్టుల నిర్మాణం అలస్యమైనట్లు మంత్రి తెలిపారు. 2024 మార్చి నాటికి అమృత్ మిషన్ కింద విశాఖపట్టంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

జగనన్నకు చెబుదాం అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణిత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖి చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు.

పెండింగ్ బియాండ్ ఎస్ఎల్‌టి, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

జాతీయ నులివుగురులు నిర్మూలన కార్యక్రమం ఆగస్టు 10 (నేషనల్ డి వార్మింగ్ డే) నిర్వహిస్తారని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

భారత ప్రభుత్వం మిషన్ ఇంద్రధనుష్ద్వారా మీజిల్స్ మరియు రూబెల్లా నిర్మూలించేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమం మూడు పర్యాయములలో మొదటిది ఆగస్టు 7 నుండి ఆగస్టు 12 తేదీ, రెండవది సెప్టెంబర్ 11 నుండి 16 తేదీ మూడవది అక్టోబర్ 9 నుండి 14 వ తేదీ వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలియజేశారు

సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 299 విజ్ఞప్తులు అందాయి.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస మూర్తి, పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు 92 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):"జగనన్నకు చెబుదాం"కు 92 అర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం(స్పందన)" కార్యక్రమాలలో కమిషనర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 92 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో ఒకటవ జోన్ కు 2, రెండవ జోన్ కు 16, మూడవ జోన్ కు 13, నాల్గవ జోన్ కు 8, ఐదవ జోన్ కు 13, ఆరువ జోనుకు 12, ఏడవ జోనుకు 2, ఎనిమిదివ జోన్ కు 8, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 18 ఫిర్యాదులు, మొత్తము 92 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %౦% అక్నౌంట్స్ కు 2, రెవెన్యూ కు 16, పబ్లిక్ హెల్త్ కు 8, టౌన్ ప్లానింగ్ కు 34, ఇంజనీరింగ్ కు 21, హార్టికల్చర్ కు 1, యుసిడి కు 10 ఫిర్యాదులు వచ్చాయి, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణిత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికార్జున, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజనీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

"ఇనార్బిట్ మాల్" శంకుస్థాపనకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): "ఇనార్బిట్ మాల్" శంకుస్థాపన ఏర్పాట్ల పూర్తి అయ్యాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె 5వ జోన్, 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్డో ఏర్పాటు చేయనున్న "ఇనార్బిట్ మాల్" శంకుస్థాపన పనులను జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదట "ఇనార్బిట్ మాల్" ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్ జగన్మోహన్ రెడ్డి చే మన విశాఖ నగరంలో నేడు శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. శంకుస్థాపన ప్రాంగణం, పార్కింగ్, స్టేజి, రెస్ట్ రూమ్ తదితర పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు సోమవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలన రాజధానితోపాటు పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా "ఇనార్బిట్ మాల్" ప్రారంభించడం జరుగుతుందని, దీనివలన నగరంలో ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 6000 మందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. సీఎం పర్యటన నిమిత్తం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

ఈ పర్యటనలో జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వి శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రజా ఆరోగ్యపు అధికారి నరేష్ కుమార్, పిడి(యు ని డి) పావనాయుడు, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, ఆర్ధిని కృష్ణ, మల్లయ్య నాయుడు, సింహాచలం, పర్యవేక్షక ఇంజనీర్లు, ఇనార్బిట్ మాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తీసే మొట్టమొదటి ఇన్వెస్టిగేషన్ రెస్ట్ 'రవిర్' ఈ మేఘాసాని సంవిలియం స్థిష్టించేందుకు సిద్ధమైన రేబాన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎప్పటికప్పుడు, ఇంకా చెప్పాలంటే ఏ ఏడాదికాఏడాది రే-బాన్ సంచలనానాలు సృష్టిస్తూనే ఉంది. సరికొత్త మోడల్స్ ని ప్రవేశపెడుతూ రే -బాన్ అర్థాన్ని దాటి చెప్పునే ఉంది. ప్రతి సమయానికి కొత్తదనాన్ని అవిష్కరించాలనే తపనతో పనిచేస్తున్న రే-బాన్... ఇప్పుడు విప్లవాత్మక రివర్స్ సేకరణ కలెక్షన్ తో సంచలనం సృష్టించేందుకు సిద్ధమైంది. నాలుగు యునిసెక్స్ సన్ గ్లాస్ స్టైల్స్ అసాధ్యమైన కొత్త లెన్సీను కలిగి ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే ఇవి కంప్లీట్లీ రివర్సిడ్.

రేబాన్ సరికొత్త రివర్స్ కలెక్షన్ క్యాంపెయిన్ ఫిల్మ్ లో ప్రఖ్యాత సూపర్ మోడల్, విట్టోరియా సెరెట్టి నటించారు. విక్టోరియా రివర్స్ కళ్లజోడు ధరించి నటించిన ఈ ఫ్యాషన్ వీడియో అందరికీ చేరువ అవుతుంది. తద్వారా ప్రతీ ఒక్కరికీ ఈ రివర్స్ కళ్లజోడు గురించి తెలుస్తుంది. కళ్లజోడుపై ఫోకస్ చేస్తూనే రివర్స్ కాన్సెప్ట్, జీవం పోసేలా యాంగిల్స్ మరియు ఫోకస్తో ఈ క్యాంపెయిన్ ని రూపొందించారు.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో తాగునీటి విభాగం ఖర్చు భరిస్తాం

ఆర్థిక మంత్రిత్వశాఖ వ్యయ విభాగం ఆమోదం

రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ: పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఖ భవార్త తెలిపింది. ప్రాజెక్ట్‌లో కేవలం సాగు నీటి విభాగం పనులకు మాత్రమే నిధులు ఇస్తామని, తాగు నీటి విభాగం కోసం చేసే ఖర్చును భరించే ప్రసక్తే లేదంటూ ఇన్నాళ్ళు మొండికేసిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని తాగునీటి విభాగానికి ప్రతిపాదించిన వ్యయాన్ని కూడా తిరిగి చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేసింది. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి పోలవరం ప్రాజెక్ట్ నవరించిన అంచనా వ్యయంకు సంబంధించిన 55,548 కోట్ల రూపాయల నిధుల గురించి అడిగిన ప్రశ్నకు జలశక్తి మంత్రి శ్రీ బిశ్వేశ్వర్ తుడు జవాబిస్తూ పోలవరం ప్రాజెక్ట్‌లో ఇరిగేషన్ విభాగానికి సంబంధించి మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి 10,911.15 కోట్లు, వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాజెక్ట్ నిర్మాణంలో మరమ్మతు పనుల నిమిత్తం అదనంగా మరో 2 వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం నిరభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే తాగునీటి విభాగానికి సంబంధించిన ప్రతిపాదిత ఖర్చును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించేందుకు ఆ విభాగం ఎలాంటి అభ్యంతరం లేదని తమకు సమాచారం ఇచ్చిందని మంత్రి చెప్పారు.

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇప్పటి వరకు కాంపొనెంట్ వారీగా జరిగిన పనులకు కేంద్రం నిధులు చెల్లిస్తూ వస్తోంది. కాంపొనెంట్ వారీగా నిధుల చెల్లింపు వలన ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటనల్లో ఇదే విషయాన్ని పలుమార్లు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, జల శక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి తీసుకువచ్చి కాంపొనెంట్ వారీ చెల్లింపులపై సీలింగ్‌ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీ సీలింగ్‌ను ఎత్తివేస్తున్నట్లుగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తమకు రాసిన లేఖలో స్పష్టం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

గ్రామాలింగ్ ఛాంపియన్‌షిప్ విజేతలకు బహుమతి ప్రధానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మూడవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాల బాలికల గ్రామాలింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ గ్రామాలింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దినేష్ కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. గౌరవ అతిథిగా పద్మనాభ లక్ష్మణరావు, కేవిన్ సత్యనారాయణ, పోటీల కార్యనిర్వా కార్యదర్శి రాష్ట్ర అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి సురేందర్ రెడ్డి, పోటీల అర్గనైజింగ్ కార్యదర్శి టి జ్యోతిర్మయి పాల్గొన్నారు. పోటీలలో అల్ రౌండ్ ఛాంపియన్‌షిప్ మొదట్ స్థానం , తిరుపతి జిల్లా వారి రెండవ స్థానం అనంతపురం జిల్లా వారు మూడో స్థానాన్ని అనకాపల్లి విశాఖపట్టం ఉమ్మడి జిల్లా దక్కించుకున్నారు.

రైజ్ మాడ్యూల్‌ను ఆవిష్కరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సోమవారం కాకినాడ స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కృతికా శుక్లా..జేసీ ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, సైజ్ కోఆర్డినేటర్ ప్రసాద్‌తో కలిసి జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించిన రైజ్ మాడ్యూల్‌ను ఆవిష్కరించారు. జిల్లాలో వివిధ నియోజకవర్గాల వారీగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఇంగ్లిష్ నైపుణ్యాలు పెంపొందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న రైజ్ కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గం అన్ని ప్రభుత్వ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా తెలిపారు. ఓ విద్యార్థి ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయేంత వరకు రోజువారీ కార్యక్రమాల్లో ఇంగ్లిష్‌ను ఉపయోగించేలా రైజ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టరు కృతికా శుక్లా ముచ్చటించారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 కార్యక్రమం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆగస్టు 15 నుంచి జిల్లాలో ఉన్న అన్ని పంచాయతీలలో ప్రారంభం కానున్న నగదురహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం రూపొందించిన పోస్టర్లు, స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 కార్యక్రమం సంబంధించిన పోస్టర్లు సోమవారం కాకినాడ కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు డా కృతికా శుక్లా..జేసీ ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్ విక్టర్, ఎస్పి, బిసీ కార్పొరేషన్ ఈడీ ఎస్.వీ.ఎస్.సుబ్బలక్ష్మి, డీఎస్ సునీతలతో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలోని వ్యక్తిగత మరుగుదొడ్లు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు వినియోగం, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు వంటి అంశాలను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ బృందం జిల్లాలో పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు కృతికా శుక్లా ఈ సందర్భంగా తెలిపారు.

వీటితో చేసిన బ్రేక్‌ఫాస్ట్ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!

కరోనా పుణ్యామా అంటూ.. చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ధపెరిగింది. వారి డైట్‌లో అన్‌హెల్తీ ఆహారాన్ని తీసేసి.. ఆరోగ్యకరమైన, పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో చిరుధాన్యాలు తమ ఆహారంలో చేర్చుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చిరుధాన్యాలను తమ ఆహార మెనూలో చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అరికల పొంగలి, కొర్రల ఇడ్లీ, నజ్జల దోశలు, జొన్న రొట్టెలు.. ఇలా చిరుధాన్యాలతో ఎన్నో రకాల డిషెస్ చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది, ఎన్నో అనారోగ్యాలు దూరమవుతాయని చాలా మందికి తెలుసు. ఇవి మనం ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీర బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు, మీ డైట్‌లో చిరుధాన్యాలు చేర్చుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయని చెబుతున్నారు.

చిరుధాన్యాలలో మన శరీరానికి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్, ఫైబర్, సాల్ట్స్, మినరల్స్, విటమిన్ B12, B6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. . మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుంది. దీనిలో పుష్కలంగా ఉంటే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది. బౌల్ మూవ్‌మెంట్ సాఫీగా ఉండేలా చూసుకుంటుంది.

కొలెస్ట్రాల్ కరుగుతుంది.. చిరుధాన్యాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయని ఇక్రిశాట్ వెల్లడించింది. . చిరుధాన్యాలను తరచూ తినడం వల్ల శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌తో పాటు, హానికారక ట్రైగ్లిజరైడ్స్ మోతాదునూ తగ్గిస్తాయని స్పష్టం చేసింది. వివిధ దేశాలకు చెందిన ఐదు సంస్థలు ఇక్రిశాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయయనంలో ఇప్పటికే జరిగిన 19 పరిశోధనల ఫలితాలను విశ్లేషించారు. చిరుధాన్యాలను తరచూ తినువారిలో మొత్తం కొలెస్ట్రాల్ మోతాదు 8% వరకు తగ్గిందని, అదే సమయంలో హానికారక లోడెన్సిటీ లిపోప్రోటిన్ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరాల్ కూడా 10% వరకు తగ్గినట్లు ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

?క్యాలరీలు త్వరగా కరుగుతాయి.. చిరుధాన్యాలలో ఉండే ఫైబర్ ఆహారం ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చుయ్యేలా చేస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దరిచేరదు. చిరుధాన్యాలలో ఉండే.. విటమిన్ B కార్బొహైడ్రేట్లు, ప్యాట్స్‌ను విచ్ఛిన్నం చేసి.. రక్తంలోని హోమోసిస్టీన్ స్థాయిల్ని అదుపులోకి తెస్తుంది. దీని కారణంగా రక్తనాళాల్లో ఎక్కువ కొవ్వులు చేరవు. చిరుధాన్యాలు రోజూ ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు.. బరువు తగ్గాలనుకునే వారికి చిరుధాన్యాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పప్పు ధాన్యంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఫైబర్, విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్, అమైనో యాసిడ్స్.. వంటివన్నీ అధికంగా లభిస్తాయి. దీనిలో మాంగనీస్, ఫాస్పరస్, మెగ్నీషియం, కాపర్.. వంటి శరీరానికి అవసరమైన మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలన్నీ లభించడం వల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. చిరుధాన్యాలు జీవక్రియలు పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. దీంతో శరీరంలో చేరుకున్న కొవ్వు నిల్వలు సులభంగా కరిగిపోతాయి. దీనివల్ల, శరీర బరువు కంట్రోల్‌లోకి వస్తుంది.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయ్.. ఈ రోజుల్లో చాలా మంది మహిళలు కాల్షియం లోపంతో బాధపడుతున్నారు. దీనికారణంగా ఎముకల సమస్యలు అధికమవుతున్నాయి. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే.. కాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాగుల్లో లభించే క్యాల్షియం, విటమిన్ 'డి'.. ఎముకలు బలంగా తయారయ్యేందుకు దోహదపడతాయి. కాబట్టి రోజూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి.

కాళ్ల వాపు కిడ్నీ జబ్బుకు సంకేతమా? నిజమా ?

నడుము నొప్పి వస్తే చాలు కిడ్నీ జబ్బు ఉందని, కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయని అందుకే నడుము నొప్పి వస్తుందని అంటారు. అలాగే మూత్రం రంగు మారితే, కాళ్ల వాపు వస్తే కిడ్నీలు పాడై పోయాయని భయపడతారు. అయితే ఇందులో కొంత నిజం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రతి చిన్న విషయానికి మదన పడిపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు వైద్యులు. అలాగే శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా క్షుణ్ణంగా గమనించాలని సూచిస్తున్నారు.

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అనేది గుర్తించబడని ప్రజారోగ్య సంక్షోభం. దీని వల్ల చనిపోతున్న వారి సంఖ్య.. రొమ్ము క్యాన్సర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ కంటే ఎక్కువగా ఉంది. కిడ్నీ జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఈ మూడూ ఉన్న వారి కాళ్లలో ఎడెమా(వాపు) రావొచ్చు.

కాళ్ళ వాపుకు కారణాలేంటి? కాళ్లలో వాపు అనేక కారణాల వస్తుంది. ఈ కారణాలు సాధారణం నుండి తీవ్రమైనవి వరకు ఉంటాయి. ఎక్కువ సేపు కూర్చున్నా లేదా నిలబడినా - లేదా మీరు చాలా బిగుతుగా ఉండే ప్యాంటు ధరించినా.. మీ కాళ్ళలో ద్రవం పేరుకుపోతుంది దీని వల్ల కాళ్లు ఉబ్బుతాయి. ఇవి సులభంగా పరిష్కరించబడే పరిస్థితులు. మీరు అధిక బరువు, ఊబకాయం లేదా గర్భవతి అయినట్లయితే, మీరు తరచుగా కాళ్ళ వాపును కూడా గమనిస్తారు. ఎందుకంటే పై నుండి వచ్చే ఒత్తిడి మీ కాళ్ళలోకి ద్రవాన్ని క్రిందికి నెట్టివేస్తుంది.

నిరంతర కాలు వాపు, అయితే, అంతర్లీన వైద్య పరిస్థితికి హెచ్చరిక సంకేతం కావచ్చు: గుండె వ్యాధి లి దీర్ఘకాలిక సిరల లోపం, దీప్ వెయిన్ థ్రాంబోసిస్, గుండె వాపు (సెరెకార్డిటిస్), మధుమేహం, కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం, ఊపిరితిత్తుల రక్తపోటు మూత్రపిండాల పాత్ర రెండు మూత్రపిండాలు రక్తం నుండి అదనపు నీరు మరియు వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయడానికి "నెఫ్రాన్స్" అని పిలువబడే నిర్మాణాలను ఉపయోగిస్తాయి. అవి మూత్రాన్ని ఏర్పరుస్తాయి. ద్రవ సమతుల్యతను నియంత్రించడం ద్వారా, కిడ్నీలు మొత్తం శరీరంలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు కాల్షియం స్థాయిలను కూడా నియంత్రిస్తాయి. ప్రక్రియ సమర్థవంతంగా పనిచేయడానికి, మూత్ర పిండాలు సరైన ఒత్తిడిలో తగినంత రక్త ప్రవాహాన్ని పొందాలి. కిడ్నీకి దారి తీసే ధమనులు పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్నట్లయితే లేదా దీర్ఘకాలిక సిరల లోపం వంటి రక్త ప్రవాహం మందగించినట్లయితే, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేవు.

కిడ్నీ వ్యాధికి కారణమేమిటి, సమస్యలు ఏమిటి? 2015-2017 నుండి 76% కిడ్నీ ఫెయిల్యూర్ కేసులలో ప్రాథమిక రోగ నిర్ధారణ మధుమేహం లేదా అధిక రక్తపోటు, పరిస్థితులు అనునంధానించబడి ఉన్నాయని సూచిస్తున్నాయి. మీకు మూత్రపిండ వ్యాధి ఉన్నట్లయితే, లక్షణాలు ఉన్నా లేదా లేకపోయినా, మీకు హృదయ సంబంధ వ్యాధులు మరియు మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అదనంగా, రక్తపోటు చాలా ఎక్కువగా పెరిగితే హృదయ సంబంధ వ్యాధులు మూత్రపిండాల వ్యాధికి కారణమవుతాయి. వ్యాధి ముదిరే వరకు చాలా మందికి లక్షణాలు ఉండవు. కానీ అవి సంభవించినప్పుడు, అవి తరచుగా రక్తంలో వ్యర్థ పదార్థాల పేరుకుపోవడం వల్ల ఉంటాయి. మీరు రక్తపోటుతో పాటు రక్తహీనత, బలహీనమైన ఎముకలు, పోషకాహార లోపం మరియు నరాల మరియు రక్తనాళాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. నమస్యలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ అవి చివరికి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. కిడ్నీలు విఫలమైన తర్వాత, మీరు సజీవంగా ఉండటానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాలి.

కిడ్నీ- కాళ్ల వాపు మధ్య సంబంధం ఏంటి? మూత్రాన్ని వడపోసే నెఫ్రాన్‌లకు నష్టం జరగడం వల్ల నెఫ్రోటిక్ సిండ్రోమ్ అని పిలిచే వ్యాధి బారిన పడతారు. మీ రక్తంలో ప్రోటీన్ అల్బుమిన్ స్థాయిలు తగ్గడం మరియు మూత్రంలో స్థాయిలు పెరగడం వలన ద్రవం పేరుకుపోతుంది. సాధారణంగా చీలమండలు మరియు పాదాల చుట్టూ ఎడెమా ఏర్పడుతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండం అల్బుమిన్ మూత్రంలోకి ప్రవేశించనివ్వదు.

రెండు పరీక్షలతో కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు: 1. రక్త పరీక్ష: రక్త పరీక్ష ద్వారా క్రియేటినిన్ కాన్సన్ ట్రేషన్ ను గుర్తించవచ్చు. మూత్రపిండాల పనితీరు తగ్గితే, క్రియేటినిన్ పెరుగుతుంది. 2. మూత్ర పరీక్ష: మూత్రంలో అల్బుమిన్ ఎంత ఉందో గుర్తించవచ్చు. దీని వల్ల మూత్రపిండాలు మూత్రాన్ని సక్రమంగా పడపోస్తున్నాయో లేదో తెలుసుకోవచ్చు. మీరు కాళ్ల వాపును గమనించినట్లయితే కారణాన్ని గుర్తించడానికి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర వాస్కులర్ కేర్ అనేది మీ రక్త ప్రసరణ వ్యవస్థలోని ఏ భాగాలను ప్రభావితం చేస్తుందో నిర్ధారించడానికి సమగ్ర వాస్కులర్ పరీక్షను అందిస్తుంది. మూత్రపిండ వ్యాధి పాక్షికంగా కారణమా లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్షలు అవసరం అవుతాయి.

కనుబొమ్మలు మరింత ఆకర్షణీయంగా కనిపించడం ఎలా?

ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కనుబొమ్మల పాత్ర ముఖ్యమైనది. కనుబొమ్మలు లేని ముఖాన్ని ఊహించుకోవడానికి కూడా ఇష్టపడను. చిన్న వెంట్రుకలు ఉన్నా, ఒత్తుగా కనుబొమ్మలు ఉన్నాసరే అందరి కోరిక. ముఖం యొక్క మొత్తం అందాన్ని సులభంగా మార్చగల భాగం కనుబొమ్మ!

మీరు మేకప్ వేసుకునే వారైతే, మరింత మెరుగ్గా కనిపించేలా రాయవచ్చు. ప్రతి ఒక్కరికీ భిన్నమైన కనుబొమ్మల డిజైన్ ఉంటుంది. కొన్ని సహజంగా ఆకర్షణీయంగా ఉంటే, చాలా మంది అందంగా కనిపించడానికి పార్లర్‌కు వెళ్లాలి.

1. వంపు లేని కనుబొమ్మలు వంపు లేని కనుబొమ్మల కంటే ఎక్కువ బాధించేది బహుశా ఏమీ లేదు. మీ నుదురులో వంపు లేనప్పుడు, మీ ముఖం ఎల్లప్పుడూ భారంగానే కనిపిస్తుంది.

దీనికి మంచి పరిష్కారం: కనుబొమ్మ పెన్సిల్‌ను మీ కనుబొమ్మ వెలుపలి అంచుతో సమలేఖనం చేయడం ద్వారా మీ కనుబొమ్మ యొక్క తగిన వంపును గుర్తించండి. అప్పుడు, మీరు ఈ ఆర్క్ పాయింట్ క్రింద నుండి కనుబొమ్మను ఆకృతి చేయడం ప్రారంభించాలి. సహజంగా కనిపించేలా మీ కనుబొమ్మల ఆకారాన్ని నిర్ధయం చండి. అవి కనుపాపల నుండి దూరంగా ఉండే, వాటి పెరుగుదల దిశలో వెంట్రుకలను విడిగా లాగండి, ఇది సహజంగా కనిపిస్తుంది. మీరు దీన్ని మొదటిసారి ప్రయత్నిస్తుంటే, కనుబొమ్మల సహజ ఆకృతిని గుర్తించడానికి నిపుణుల సలహా పొందండి.

2. చాలా చిన్న కనుబొమ్మలు మీ కనుబొమ్మల ప్రారంభ దశల్లో బయటకు వచ్చే చిన్న వెంట్రుకలు మీకు లేకుంటే, వాటికి మేక్‌ఓవర్ ఇవ్వడానికి ఇది సమయం. మీ కనుబొమ్మలను సులభంగా ఎలా ఆసక్తికరంగా మార్చుకోవాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ ముక్కు కొన నుండి వరునలో ఉంచడం ద్వారా మీ నుదురు కోసం సరైన ప్రారంభ బిందువును కనుగొనండి మరియు మృదువైన, చక్కటి చిట్కా నుదురు పెన్సిల్‌తో తేలికపాటి, ఈకలతో కూడిన స్ట్రోక్‌లను సృష్టించండి. మీ కనుబొమ్మల అంచుకు కొద్దిగా ఫ్లిక్ జోడించడం మర్చిపోవద్దు. అదే రంగు యొక్క కనుబొమ్మ పెన్సిల్ మధ్య అంతరాలను పూరించడానికి మరియు మరింత సహజమైన రూపాన్ని సృష్టించడానికి కూడా సహాయపడుతుంది. చాలా పెట్టి కనుబొమ్మల కోసం, శక్తుల పరిష్కారం పొందడానికి హైబ్రో పెన్సిలింపులను ఎంచుకోండి.

3. చిన్న/సన్నని కనుబొమ్మలు చిన్న వెంట్రుకలు, సన్నని కనుబొమ్మలు లేదా అసమాన కనుబొమ్మలు కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ చికాకు కలిగించేది. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్‌తో మీరు ఈ సన్నని కనుబొమ్మ సమస్యను త్వరగా పరిలించుకోవచ్చు. నిమిషాల్లో లష్ కనుబొమ్మలను ఎలా పొందాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ కనుబొమ్మ జుట్టు రంగుకు సరిపోయే బ్రష్ మరియు ఐబ్రో పౌడర్ తీసుకోండి. బ్రష్ యొక్క విస్తృత ముగింపును ఉపయోగించి, కనుబొమ్మల అసమాన ప్రాంతాలను పూరించడం ప్రారంభించండి. ఆలాగే, బ్రష్ యొక్క కొనతో కనుబొమ్మల అంచులను అలంకరించండి. మీరు కనుబొమ్మ పెన్సిల్‌ను ఉపయోగిస్తుంటే, సున్నితంగా మరియు సహజమైన ఆకృతి కోసం చాలా తేలికగా వర్తించండి. నేరుగా నుదురు గీతను గీయడానికి బదులుగా, మృదువైన చేతితో చిన్న గీతలను సృష్టించండి. చర్మానికి వ్యతిరేకంగా పెన్సిల్‌ను చాలా గట్టిగా నొక్కవద్దు.

4. చాలా పాడవైన కనుబొమ్మలు కనుబొమ్మలు పాడవాటి తోకలను కలిగి ఉంటే, ముఖం మొత్తం పంగిపోయి కనిపిస్తుంది. అందువల్ల, కనుబొమ్మలను సరైన రీతిలో ఆకృతి చేయడానికి సరైన నుదురు రిడ్జ్ ముఖ్యం. ఆకర్షణీయమైన కనుబొమ్మ అంటని ఎలా తయారు చేయాలో ఇక్కడ ఉంది: పెన్సిల్‌ను నేరుగా మీ ముక్కు ముందు పట్టుకుని, ఏకర్ధంగా కదిలించండి. మీరు దానిని మీ కనుబొమ్మ ప్రారంభం నుండి చివరి వరకు గుర్తు పెట్టండి. అదే డిజైన్‌లో, ఐబ్రో పెన్సిల్ లేదా ఐబ్రో కలర్‌ని ఉపయోగించి కనుబొమ్మలను నేచురల్ లుక్ కోసం గీయండి.

ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధికి సంకేతం కావొచ్చు!

మన శరీరంలో కిడ్నీ చాలా ముఖ్యమైన అవయవం. మూత్రం రూపంలో శరీరంలో ఉండే చెడు పదార్థాలు, రసాయనాలను తొలగించడం దీని ముఖ్యమైన పని. కానీ, మూత్రపిండంలో ఏదైనా తేడాగా కనిపిస్తే.. వ్యాధుల బారిన పడేందుకు సంకేతాలుగా గుర్తించాలి. మూత్రపిండాల్లో చిన్న తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీన్నే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటారు. సకాలంలో చికిత్స చేయకపోతే, పరిస్థితి తీవ్రంగా మారడం ప్రారంభమవుతుంది. అయితే ఈ సమస్యను సకాలంలో గుర్తించడం వల్లనే నియంత్రించే అవకాశం ఉంది.

గత కొన్నేళ్లుగా పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇది ఏ వయసులోనైనా జరగవచ్చు. ఈ వ్యాధిలో మూత్రపిండంలో తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీనిలో ద్రవం కూడా నిండి ఉంటుంది. కొన్నిసార్లు పాక్కుకు కూడా రావచ్చు. ఇలా జరిగితే కిడ్నీ పని చేసే సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీస్తుందని న్యూరాలజిస్ట్ డాక్టర్ హిమాన్షు శర్మ తెలిపారు. ఈ పరిస్థితిలో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

ఈ వ్యాధి రావడానికి నిర్దిష్ట కారణాలేమీ లేవని డాక్టర్ తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధి, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని తెలిపారు. PKD సోకిన వ్యక్తులు కూడా కాలేయం, ప్యాంక్రియాస్‌లో సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రక్తపోటు ఉన్నవారికి పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు అలస్యంగా బయటపడతాయి..ఈ వ్యాధి లక్షణాలు చాలా అలస్యంగా గుర్తిస్తుంటారు. 40 ఏళ్ల దాటిన తర్వాత శరీరంలో సమస్యలు పెరుగుతాయి. ఆ సమయంలో పీకిడీ లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు ఇవే..

పొత్తికడుపు పెరగడం, మూత్రంలో రక్తం, నిరంతర వెన్నునొప్పి, తరచుగా మూత్ర విసర్జన.

ఇలాంటి వారు ప్రమాదంలో పడ్డట్లే..

ఒక వ్యక్తి కుటుంబంలో PKDతో బాధపడుతున్నట్లయితే, ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీలో తిత్తులు ఏర్పడటంలో ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సకాలంలో చికిత్స చేస్తే, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. నరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా తిత్తుల సమస్య నయమవుతుంది. కానీ, రోగి దాని గురించి అజాగ్రత్తగా ఉంటే, రాబోయే కొన్నేళ్లలో కిడ్నీ కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది.

అధిక రక్తపోటు ఉన్నవారు నవరాత్రులలో ఈ ఉప్పును తీసుకోకండి.. లేదంటే బీపీ పెరగవచ్చు

సోమవారం నుంచే నవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. నవరాత్రులలో తొమ్మిది రోజులు దుర్గా దేవి భక్తులు ఉపవాసం ఉండి అమ్మవారిని పూజిస్తారు. ఈ సమయంలో కొందరు భక్తులు రెండు రోజులు, మరికొందరు తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. ఆరోగ్యవంతమైన వ్యక్తికి ఉపవాసం మేలు చేస్తుంది. కానీ అనారోగ్యంతో ఉన్నవారికి ఇది సమస్యను పెంచుతుంది. ఈ సమయంలో చాలా మంది పండ్లు మాత్రమే ఆహారంగా తీసుకుని ఉంటారు. చాలా మంది పండ్లు రుచిగా ఉండేందుకు చాట్ మసాలా లేదా సాల్ట్‌ను ఎక్కువగా తీసుకుంటారు. పండ్లలో ఉప్పు, చక్కెర తీసుకోవడం వల్ల రక్తపోటు బాధితులకు సమస్య మరింత పెరుగుతుంది.

నవరాత్రులలో అధిక రక్తపోటు ఉన్నవారు ఉప్పు తీసుకోండి.. కాస్త ఆలోచించి తీసుకోవాలి. ఆహారంలో ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు ఉన్న రోగులు నవరాత్రులలో ఉప్పును ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.. తద్వారా బీపి అదుపులో ఉంచుకోవచ్చు.



అధిక రక్తపోటు ఉన్న రోగులు నవరాత్రులలో ఉప్పు ఎలా తీసుకోవాలి: ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, నవరాత్రులలో తరచుగా ఉప్పు, చాట్ మసాలా, రాక్ సాల్ట్, నాన్ సాల్ట్ తీసుకుంటారు. ఈ లవణాలన్నీ అయోడైజ్ చేయని లవణాలు. ఈ లవణాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచుతుంది. గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ ఉప్పులో ఎక్కువ పొటాషియం ఉంటుంది. ఇది గుండెకు మంచిది కాదు.

దీన్ని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ చెడిపోతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి ఈ ఉప్పు మరింత హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ ట్రబుల్ పెరుగుతుంది. మీరు పండ్లపై ఉప్పు తినాలనుకుంటే సాధారణ ఉప్పును వాడండి.

రక్తపోటును నియంత్రించడానికి ఈ క్రింది పండ్లను తినండి:

WHO ప్రకారం, మనం రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదు. మీరు అధిక రక్తపోటు ఉన్న రోగి అయితే, ఉపవాస సమయంలో 150 నుండి 200 గ్రాముల పండ్లను తినండి. ఈ పండ్లలో రాతి ఉప్పు కలవద్దు. మీరు ఈ సమయంలో ఉప్పు తినాలనుకుంటే.. రెండు నుంచి మూడు గ్రాముల ఉప్పు మాత్రమే తినండి. పండ్లతో నిమ్మరసం తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. మీరు దోసకాయలను పండ్లతో తింటారు. ఎక్కువసేపు ఆకలితో ఉండకండి, ఎప్పుడో ఒకసారి ఏదో ఒకటి తింటూ ఉండండి.

ఇలాంటి గుర్తులున్న మందులు కొంటున్నారా.. అయితే, జాగ్రత్త.. రిస్క్ తీసుకుంటున్నట్లే

చాలా మంది జలుబు, జ్వరం, నొప్పి ఉన్నప్పుడు ఏదైనా మెడికల్ స్టోర్ నుంచి మందులు తీసుకుంటుంటారు. అంటే వైద్యుల సలహా లేకుండానే మందులు వాడుతుంటారు. మనం తీసుకునే మందు గురించి ప్యాకెట్ వెనుక చాలా సమాచారం ఇందనే విషయం చాలా కొద్ది మంది మాత్రమే గమనిస్తుంటారు. మెడిసిన్ ప్యాకెట్ వెనుక భాగంలో దానిపై RX, NRX, XRX అని రాసి ఉంటుంది.

మందుల ప్యాకెట్‌పై RX అని ఎందుకు రాసి ఉంది?

మందుల ప్యాకెట్‌పై వివిధ రకాల గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు ఊరికే ఇవ్వలేదు. వాటి కారణంగా, ఔషధం వినియోగానికి సంబంధించిన సూచనలు కూడా ఉన్నాయి. ఇటువంటి గుర్తుల్లో Rx కూడా ఒకటి. %=9% అని రాసి ఉంటే ఇటువంటి ఔషధాన్ని డాక్టర్ సలహా ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలి. అదేమిటంటే మీరు ఒక ఔషధం కొనుగోలు చేస్తున్నప్పుడు, ఔషధం ప్యాకెట్‌పై ఇలాంటి గుర్తు కనిపిస్తే, మీరు డాక్టర్ సలహా లేకుండా అలాంటి మందులను కొనుగోలు చేయకూడదని గుర్తించాలి.

NRX, XRX గుర్తులు..

మెడిసిన్ ప్యా

కెట్ వెనుక ఎన్ఆర్ఎక్స్ గుర్తు రాసి ఉంటే, ఇటువంటి మందులను సూచించడానికి లైసెన్స్ ఉన్న వైద్యులు మాత్రమే ఇలాంటి మందులను సూచించగలరని అర్థం. ఇటువంటి ఔషధం ఏదైనా మెడికల్ స్టోర్ ద్వారా ఇచ్చినా, మీరు ఈ ఔషధాన్ని కొనుగోలు చేయకూడదు. అది చెడు పరిణామాలను కలిగిస్తుంది.

గాజువాక నుంచి విశాఖ కలెక్టరేట్‌కు పాదయాత్ర

గాజువాక, (విశాఖ సమాచారం): విశాఖ పార్లమెంటు టి యస్ టి యు సి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సోమవారం గాజువాకలోని స్టీల్‌ప్లాంట్ గేటు దగ్గర నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 30 కిలోమీర్లు పాటు సాగే మహా పాదయాత్ర ను టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు గారు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రఘు రామరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మికులకు కష్టాలు మొదలు అయ్యాయని అన్నారు. 900 పండల రోజులుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనబడుటలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి మణి మకుటమైన స్టీల్ ప్లాంట్ ను కేంద్రం అమ్మాలని చూస్తుంటే, లక్ష కుటుంబాలు భవిష్యత్ అగమ్య గోచరం అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది. గతంలో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి వున్నప్పుడు ఇదే పరిస్థితి వచ్చినప్పుడు చంద్రబాబు గారి ఆదేశాల మేరకు అప్పటి టీడీపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఎర్రంన్నాయుడు గారు అన్ని కార్మిక సంఘాల నాయకులను ఢిల్లీ తీసుకుని వెళ్లి ప్రధాన మంత్రి గారి తో మాట్లాడి ప్లాంట్ ని ప్రైవేటీకరణ జరగకుండా అపారు కదా మరి ఇప్పుడు ముఖ్యమంత్రి, ఎంపీలు ఏమి చేస్తున్నారు గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నారా అని అన్నారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటాను అతి తక్కువ ధరకు అమ్మి నిర్వాసితులను నట్టేట ముంచారు. విశాఖ జిల్లాలో అనేక పరిశ్రమలలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వం పరిశ్రమలలో సైర్ సేఫ్టి సిస్టమ్ లు సరిగా వున్నాయా లేవా,ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు ఏవిధంగా బయట పడాలో అవగాహన కల్పిస్తున్నారా అనేది పర్యవేక్షించాల్సిన భాద్యత ప్రభుత్వానికి లేదా అని అడిగారు. అనేక పరిశ్రమ లలో కార్మిక శాఖ పర్యవేక్షణ లేక పోవడం వలన కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా పి ఎఫ్, ఈఎస్ఐ లు కట్టకుండా కాలం గడుపుతున్నారు. కార్మిక శాఖ అన్ని పరిశ్రమ లలో తనిఖీలు చేపట్టి ఆ పరిశ్రమలలో కార్మికులకు కనీస వేతనాలు ఇస్తున్నారా లేదా అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ కడుతున్నారా లేదా చెక్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి. అదేవిధంగా డీజల్,గ్యాస్ రేట్లను అలాగే అపరాధ రుసుం లను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్రంలో వున్న అన్ని వర్గాల కార్మికుల సమస్యలు తీర్చకపోతే కార్మిక లోకం మొత్తం ఏకమై ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కల్పటం ఖాయం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా టియన్‌టియుసి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ పాదయాత్రను చేపట్టటం జరిగింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అపే వరకు గంగవరం పోర్టు కార్మికులకు, నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటం ఆగదు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో టి యన్ టి యు సి జోన్ 1 కో ఆర్డినేటర్ లెనిన్ బాబు, పార్లమెంటు కో ఆర్డినేటర్ బండారు అప్పారావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహన్ కుమార్, ప్రధాన కార్యదర్శి నాగోతు శివాజి రాష్ట్ర నాయకులు గుమ్మడి నరేంద్ర, ఉగ్రం, రామకృష్ణ, కన్నారావు, వీరాజు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నాగార్జున, స్టీల్ ప్లాంట్ టి యన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి,తారక, కాశీ,డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీకేల కళాకారుల సంఘం ఎన్నికలు

అధ్యక్షురాలిగా జూలాది విజయ

గాజువాక, (విశాఖ సమాచారం): విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘానికి ఆదివారం సిరిపురం బిల్డర్స్ అసోసియేషన్ హాల్లో సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షురాలిగా ప్రముఖ రచయిత్రి డా. జూలాది విజయ, ఉపాధ్యక్షుడిగా ఏం. త్రివాధరావు, కార్యదర్శిగా గాయకుడు కె. లోకేశ్వరరావు, సహాయ కార్యదర్శి గా గెంబలి జగదీశ్, కోశాధికారిగా వ్యాఖ్యాత మధుపాడ రమణి విజయం సాధించారు. ఎన్నికల అధికారులుగా మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, మేడా మస్తాన్ రెడ్డి వ్యవహరించారు. ఎన్నికల కమిటీ కన్వీనర్ చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, గానం, నృత్యం, నాటకం తదితర అంశాలకు చెందిన సకల కళాకారులతో ఏర్పాటయ్యిందన్నారు. రెండేళ్ల పాటు పదవుల్లో కొనసాగుతారన్నారు. ప్రజా సామ్య పద్ధతిలో ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలు అందజేసిన ఘనంగా సన్మానించారు.

ఎన్నికల్లో కళాకారులు జెఎంఆర్ నెహ్రూ, ఏపీ భాస్కరరావు, పీవీఎం గోపాలరావు, ఫణిస్వామి, కె.ఎస్. ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం ఎయిర్‌పోర్టులో పవన్ కళ్యాణ్‌కు ఘన స్వాగతం

హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న జనసేన పార్టీ అధినేత పవన్..

గన్నవరం విమానాశ్రయం లో పవన్ కు స్వాగతం పలికిన నాయకులు కార్యకర్తలు.

గన్నవరం విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన మంగళగిరి పార్టీ కార్యాలయం కు బయలు దేరి వెళ్లిన పవన్.

వారాహి -3, షెడ్యూల్ పై పార్టీ కార్యాలయం లో చర్చించున్న పవన్.

దక్షిణ నియోజకవర్గం సీటును సీతంరాజు సుధాకర్‌కు ఇవ్వాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం సీటును సీతమ్మరాజు సుధాకర్ కు కేటాయించాలని సీఎం జైపీ జగన్మోహన్ రెడ్డికి బ్రాహ్మణ సంఘాల నేతల విజ్ఞప్తి చేశారు. సింహాచలంలో నిర్వహించిన విశాఖ బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమైక్య సంఘం సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘము నేతలు శివ గణేష్, విజయ్, సుశీల మాట్లాడుతూ విశాఖ దక్షిణ నియోజకవర్గ సీటును బ్రాహ్మణులకు కేటాయించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ సీటును ప్రతిసారి బ్రాహ్మణ కులస్తులు గెలుచుకోవడం జరుగుతూనే ఉందని తెలిపారు. కాబట్టి ఏ రాజకీయ పార్టీ అయినా నరే దక్షిణ నియోజకవర్గ సీటును బ్రాహ్మణులకే కేటాయించాలని రాజకీయ పార్టీలకు సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. తమ వర్గానికి సీటు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.

ఎన్జిసి సీలం పాషాకు ఘన సత్కారం

పరవాడ,(విశాఖ సమాచారం): ఐఎన్‌టియుసి అనుబంధ యూనియన్ అయిన ఎన్జిపీసీ మజ్దూర్ యూనియన్ సంఘీభావ అధ్వర్యంలో సంగమం ఫంక్షన్ హాల్‌లో సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా ని ఎన్జిపీసీ సెంట్రల్ ఎన్జిసి లీడర్ గా నియమితులై మొదటి సారి సింహాద్రి వచ్చిన సందర్భంగా ఎంప్లాయీస్ ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఐఎన్‌టియుసి సీనియర్ నాయకులు వి వి.శేషు బాబు రిటైర్మెంట్ పురస్కారించుకని వారిని యూనియన్ తరుపున ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ ఎం యు ఎస్ అధ్యక్షులు . లెనిన్ ప్రధాన కార్యదర్శి , భీమరాజు, వెల్ఫేర్ సెక్రెటరీ రమేష్, ఎస్సి ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అర్. లక్ష్మి , ఎక్జిక్యూటివ్ అసోసియేషన్ సభ్యులు సురేష్ బాబు ,సెంథిల్ , అషిత్ రాయ్ చౌదరి , ఎన్ ఎం యు ఎస్ కార్యవర్గ సభ్యులు ఎంప్లాయీస్ పాల్గొన్నారు.

స్పందనకు అధికారులు తప్పక హాజరు కావాలి: కలెక్టర్

శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): స్పందనలో వచ్చిన అర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అటువంటి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు అర్జీదారుల నుండి సమస్యలను కలెక్టర్ స్వయంగా ఆడిగి తెలుసుకొని వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. శాఖాపరమైన సమావేశాలు, ఇతర కార్యక్రమాలు ఏమైనా ఉంటే వాటికి తదుపరి సమయం కేటా యించుకోవాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందనకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, అటువంటి కార్యక్రమానికి హాజరై స్పందన వినతులు పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపించే భాద్యత అధికారులపై ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు.

స్పందనలో వచ్చిన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహించకుండా నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. శాఖల వారీగా స్పందన వినతుల పరిష్కారం పై సమీక్షించిన కలెక్టర్ నిర్దేశిత సమయం తదుపరి కూడా దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని నిర్దేశిత సమయం అనంతరం రీ ఓపెన్ అవుతున్నాయని అలా జరగ కుండా సత్వరం పరిష్కరించాలని, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 200 అర్జీలు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఇంచార్జ్ డి.ఆర్.ఓ మురళీకృష్ణ, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఏన్ఓ వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి. మీనాక్షి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరగతిన శ్రీకాకుళం - ఆమదాలవలస రోడ్డు పనులు



శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు పలు రహదారుల నిర్మాణా లకు సంబంధించి ఇవాళ శంకుస్థాప నలు చేశారు. స్థానిక గవర్నమెంట్ ఐటీఐ ప్రాంగణంలో నిర్మించే కాంపౌండ్ వాల్ కు శంకు స్థాపన చేశారు. అలానే శ్రీకాకుళం డే అండ్ నైట్ నుంచి ఆమదాలవలస వరకూ నిర్మిస్తున్న ఎనభై అడుగుల రహదారి పనుల్లో భాగంగా వివిధ ప్రభుత్వ భవనాల ప్రహరీ గోడలు తొలగించనున్నారు. వాటి స్థానంలో కొత్త ప్రహరీల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయి. వీటికి అనుగుణంగా ఆర్టీసీ కాంప్లెక్స్,జిల్లా కోర్టు కాంప్లెక్స్, పోలీసు గెస్ట్ హౌస్, ఎంఆర్వో ఆఫీసు, గవర్నమెంట్ ఐటీఐ భవనాల చుట్టూ పాత వాటిని తొలగింపు చేసిన అనంతరం వాటి స్థానే కొత్త హద్దులకు అనుగుణంగా కొత్త ప్రహరీ గోడల నిర్మాణానికి ఒక కోటీ వది లక్షల రూపాయలతో పనులు చేపట్టనున్నారు.

ఇందుకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని మంత్రి ధర్మాన ఆదేశించారు.

డిసిఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, అర్%ఉ%వి ఎఈ గణపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతి, సాదు వైకుంఠ రావు, జెడ్పీటీసీ రు దివ్య, యువజన విభాగం అధ్యక్షులు మెంటాడ సురూడ్, మండవిల్లి రవి, గణపతి పట్టాయక్, ఎన్ని ధనుంజయ్, చల్లా శ్రీనివాస్ రావు , రఫీ, ఖాన్, చిట్టి రవి, సుంకరి కృష్ణ, కోణార్క్ శ్రీనివాస్ రావు,అందవరపు సంతోష్, పొన్నాడ రిషి ,తారక్, టంకాల బాలకృష్ణ, వానపల్లి రమేష్, ఎండ రమేష్, గొండ్ర వాను తదితరులు పాల్గొన్నారు.

విఠల్‌బాబు హత్యకు తిరువూరు బార్ అసోసియేషన్ నిరసన

తిరువూరు బార్ అసోసియేషన్ అధ్వర్యంలో విజయవాడ న్యాయ వాది ఆర్ అది శేషు విఠల్ బాబు హత్యకు నిరసనగా కోర్టు విధులకు హాజరు కాకుండా నిరసన తెలియ జేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంకురాత్రి జనార్ధనరావు, అంకిరెడ్డి ఆంజనరెడ్డి , న్యాయ వాదులు బి యస్ గజేష్ సింగ్, రామ మోహన్ రాజు, నాగేంద్ర ప్రసాద్, యమ్. సత్యం, సి హెచ్ వెంకటరెడ్డి, నాగుబండి రమేష్, యమ్ కుమార్, దారా మాధవరావు, రాజేంద్ర, సుబ్బారాయుడు, రామలింగేశ్వర రావు, సుధాకర్, సుభాని, యమ్ రాము, బి రామారావు న్యాయ వాదులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని లోకేష్ ను కోరిన మాదంశెట్టి



అనకాపల్లి, (విశాఖ సమాచారం): జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి సీలబాబు అద్దంకిలో పాదయాత్రలో పాల్గొని సుమారు ఐదు కిలోమీటర్లు వారితో పర్యటన చేశారు. ఈ సందర్భంగా లోకేష్ కు దరఖాస్తు సమర్పించారు. లోకేష్‌తో సీలబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకలో 40 సంవత్సరాలుగా అనేక పదవులు చేస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉన్నానని నేడు 84 కార్పొరేటర్ గా తన సతీమణి కొనసాగుతున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అనకాపల్లి లేదా పెందుర్తి శాసనసభ నియోజకవర్గాలకి లేదా పార్లమెంట్ అభ్యర్థిగా తమ సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే లేదా ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని వారిని కోరినట్టు సీలబాబు తెలియజేశారు.

శ్రీకాకుళం జిల్లాలో రహదారుల సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి వర్యులు నితిన్ గడ్కరీని కోరిన గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లా లోని వివిధ రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

శ్రీకాకుళం జిల్లాలోని రహదారుల సమగ్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడంతో పాటు నిధులు మంజూరు చేయాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖామంత్రి వర్యులు శ్రీ నితిన్ గడ్కరీని ఢిల్లీలో కలిసి పార్లమెంటరీ పరిధికి సంబంధించి 3 ప్రధాన అంశాలపై వినతిపత్రంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ ప్రాంతాలను జల, రోడ్డు, రైలు రవాణాకు అనుకూలంగా మలచేలా రహదారులను విస్తరించాలని కోరారు. దీని వల్ల జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను పెంచవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా... వెస్ట్రె-కోల్ కత్తా 16వ నంబర్ జాతీయ రహదారిలో 4 రాష్ట్రాలకు చెందిన వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయని గుర్తు

చేశారు. సరుకు రవాణాలో ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ మార్గంలోని కొన్ని ప్రాంతాల్లో ఇంకా 4లైన్ల రోడ్డు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో నరసన్నపేట-ఇచ్ఛాపురం మధ్య 100 కిలోమీటర్ల మేర జాతీయ రహదారిని 6లైన్లకు విస్తరించాలని ప్రతిపాదనలు అందించారు అలానే ప్రస్తుతం రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ పరిధిలో ఉన్న పలు రహదారులను అంతరాష్ట్ర రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని గౌరవ పార్లమెంట్ సభ్యులు విన్నవించారు. ఇందులో భాగంగా కళింగపట్నం-పార్వతీపురం వయా ఆమదాలవలస, పాలకొండ, పీరఘట్టం(సీవీస్ పీ) రోడ్డును ఒడిశా లోని రాయగడ వరకు విస్తరించాలన్నారు. అలికాం-బత్తిలి రోడ్డును వయా గార, ఆమదాలవలస, హిరమండలం, కొత్తూరు మార్గాన్ని ఒడిశా లోని గుణుపూర్ వరకు అనుసంధానించాలన్నారు. నౌపడ-నరసన్నపేట-మెళియాపుట్టి (డీపీఎస్) రహదారిని భావనపాడు పోర్టుకు కలుపుతూ.. పూండి, బెండిగేట్, సంతబొమ్మాలి, పోలాకి మీదుగా ఒడిశా లోని పర్లాకిమిడి వరకు రోడ్డు సొకర్యం కల్పించాలని విన్నవించారు. దీనితో పాటు జిల్లా పరిధిలోని 17 ప్రాంతాల్లో ప్రజల రాకపోకలు, వ్యవసాయ పనులకు మార్గం కల్పిస్తూ 16వ నంబర్ జాతీయ రహదారిలో అండర్ పాసేజ్ లు, కల్వర్టులు ఏర్పాటు చేయాలన్నారు. టెక్కలి నమీపంలో ఉన్న గ్రానైట్ క్వారీల నుంచి భారీ వాహనాలు సులభంగా హైవే పైకి చేరుకునేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. కాగా... దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని గౌరవ పార్లమెంట్ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుతో పాటు ఆమదాలవలస నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కూన రవికుమార్ గారు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందిస్తూ, చేయూతనందిస్తూ గడపగడపలో మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సమస్యలలో, ఆపదలో ఉన్న వారికి అవసరమైన చేయూతని అందిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముందుకు సాగారు. అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేశారు. జగనన్న నవరత్నాలు అర్హులైన వారికి ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అలాగే అర్హులైన ప్రభుత్వ పథకాలు అందని వారిని గుర్తించి శాచ్యురేషన్ లెవెల్లో ఆయా పథకాలను అందజేయాలని మంత్రి అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. గడపగడపకు మంత్రి అమర్నాథ్ వెళుతున్న నేపథ్యంలో కే.తారాలమ్మ అనే మహిళ ఆయన వద్దకు వచ్చి, తనకు ఏడు సంవత్సరాల కిందట గుండె ఆపరేషన్ జరిగిందని,అదే సమయంలో తనకు నరాల బలహీనత ప్రారంభమైందని చెప్పుకొచ్చింది. ఆపరేషన్ కు రెండు లక్షలకు పైగా ఖర్చు అయిందని, అప్పటినుంచి నిరంతరం వేలాది రూపాయల మందులు వాడవలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే స్పందించి ఆపరేషన్ కు అయిన ఖర్చుల వివరాలు తనకు అందజేయాలని, పింఛనుతవరకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తారని చెప్పారు. అలాగే నిత్యం వాడే మందులు పింఛనుతవరకు అందిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈ గ్రామంలో ఒక గుడిసెలో నివాసం ఉంటున్న సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు భోగాది మహాలక్ష్మి ఇంటికి మంత్రి అమర్నాథ్ వెళ్లారు. మహాలక్ష్మి భర్త అప్పలనాయుడు ఐదు సంవత్సరాల కిందట మరణించాడు. అప్పట్లో ఆయనకి ప్రభుత్వం నుంచి పింఛన్ అందేది. అప్పలనాయుడు మరణించిన తర్వాత పింఛన్ ను నిలిపివేశారు. దీంతో మహాలక్ష్మి ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి అమర్నాథ్ వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి వచ్చే నెల నుంచి ఆమెకు పింఛన్ అందేలా చూడాలని ఆదేశించారు. ఈ గ్రామంలో కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అపన్నహస్తం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, అందుకే ఆయన జన హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్నాలను ప్రవేశ పెట్టడమే కాకుండా ఆయా నియోజకవర్గాల్లో ఆ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. జనానికి మేలు చేస్తున్నాం కాబట్టే, ప్రజా ప్రతినిధులు ధైర్యంగా ప్రజల ముందుకు రాగలుగుతున్నామని అమర్నాథ్ చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వంలోనైనా ప్రజాప్రతినిధులు ఈ విధంగా వచ్చారా? అని ఆయన ప్రశ్నించారు. సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా కొనసాగాలంటే తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, స్థానిక సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు

ఎరువుల తయారీపై అవగాహన

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రంలో రైతులకు అజోలా యొక్క ఉపయోగాలను వివరించారు. రావికమతం గ్రామంలో గెంజి గోవిందు కల్లాల వద్ద సాయంకాలం రైతులందరితో అజోల ఎరువులు తయారు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి గుణవతి మాట్లాడుతూ అజోలా ఎరువును వాడడం వలన వరిలో కలుపు రాకుండా ఉండేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే నత్రజని శక్తి కూడా ఎక్కువగా ఉండటం వలన వరి పుంచిగా ఎదుగుతుందన్నారు .ఎటువంటి చీడ పీడలకు తావివ్వకుండా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అందువలన ప్రతి ఒక్కరు అజోలా ను ఉపయోగించాలన్నారు. రసాయనక ఎరువులకు ఎక్కడ తావివ్వకుండా ప్రకృతి వ్యవసాయం చేసేందుకు గాను ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు .ఈ రకంగా పండించిన పంటతో వచ్చిన వరి గడ్డి ఆవులకు మేత పెట్టినప్పుడు పాలు ఎక్కువగా ఇస్తుందని మరియు పేట ఎక్కువ వస్తుందని కోళ్లకి కూడా వేస్తే పెరుగుదల వస్తుందని రైతులకు వివరించి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో icrp సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర

రావికమతం, (విశాఖ సమాచారమ్): దేశాన్ని రాక్షస్సుని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అనకాపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మండలంలో మేడివాడ గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి జోగిరాజు అధ్యక్షంలో నమితి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఆగస్టు17వ తేదీ నుండి నిర్వహించే బస్సు యాత్రను పార్టీ శ్రేణులు అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద దాడులకు పాల్పడుతుందని మణిపూర్ రాష్ట్రంలో గిరి పుత్రులపై అనేక దాడులకు పాల్పడిన సంఘటన కై ఆ రాష్ట్రంలో ఖనిజ సంపద ఆదాని వంటి సంస్థలకు దోచి పెట్టేందుకు 54 వేల ఎకరాల భూమిని ఆక్రమించేందుకే వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందని, మహిళలపై అత్యాచారం,కార్గిల్ యుద్ధ వీరుడు భార్యపై అత్యాచారం ,స్వతంత్ర సమరయోధుని కుటుంబాలపై దాడులు వంటి అనేక ఘటనలు దేశంలో జరుగుతున్న మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర నాయకత్వం ఈనెల 17వ తేదీ నుండి బస్సు యాత్ర ద్వారా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజల్లోకి రావడం జరుగుతుందన్నారు. అలాగే 19వ తేదీన అనకాపల్లిలో జరుగు బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు మండల సమితి సభ్యులు ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డి సి హెచ్ క్రాంతి కుమార్, మండల సమితి సభ్యులు జోగారావు, సేనాపతి క్రీను, బుంగ కుమార, పి క్రీను, ఈశ్వరరావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ కూల్చివేత అమానుషం : బిజెపి ఎంపి జివీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రిటైర్ అయిన సీనియర్ సిటిజన్లకు వైద్య సహాయానికై వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయమని సిజిహెచ్ఎస్ ప్రాంతీయ అధికారులను కోరిన జివీఎల్.

ఈరోజు బిజెపి ఎంపి జీవీఎల్ నరసింహారావు నిన్న GVMC సరైన సమాచారం లేకుండా కూల్చివేసిన వెల్నెస్ సెంటర్ను అనేక మంది CGHS లబ్ధిదారులతో,మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి సందర్శించారు.

ఎంతోమంది పదవి విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్యపరంగా ఉన్నటువంటి ఏకైక సౌకర్యమైన సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ను ఏమాత్రం ముందస్తు సమాచారం లేకుండా నిర్దాక్షిణ్యంగా జివీఎంసీ కూల్చి వేయడం పట్ల జివీఎల్ నిరసన వ్యక్తం చేశారు.

కనీసం సీనియర్ సిటిజన్స్ అన్న కనికరం కూడా లేకుండా జీవీఎంసీ ఈ రకమైనటువంటి చర్యలు చేపట్టడం అమానుషమని ఈ చర్యను తీవ్రంగా ద్యుయ్యబట్టారు.

అక్కడనుండే జివీఎల్ హైదరాబాద్ లోని CGHS అడిషనల్ డైరెక్టర్ లక్ష్మయ్యతో మాట్లాడి సంబంధిత అధికారులను వెంటనే హైదరాబాద్ నుండి పంపి కూల్చివేసిన నిర్మాణాన్ని పరిశీలించమని, ప్రస్తుతం వైద్యం కోసం వచ్చే సీనియర్ సిటిజెన్లకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయమని ఆదేశించారు.

ఈ సందర్భంలో పక్కనే ఉన్న వెల్నెస్ హాస్పిటల్ వారు CGHS వెల్నెస్ సెంటర్ కు అవసరమైన స్థలాన్ని ఇవ్వటానికి అంగీకరించారని ఏ.డీ తెలియచేయగా వెంటనే దానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయమని,దాని కొరకు అవసరమైన అన్ని అనుమతుల విషయంలో తాను పూర్తి శ్రద్ధ వహిస్తానని ఎంపి జీవీఎల్ నరసింహారావు గారు తెలియచేశారు.

బటర్‌ఫ్లై కొత్త శ్రేణి వినూత్న వంటగది ఉపకరణాల ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అతిపెద్ద వంటగది ఉపకరణాల బ్రాండ్‌లలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ బటర్‌ఫ్లై కిచెన్ అప్లయెన్సెస్.. అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించిన అత్యాధునిక వంటగది ఉత్పాదనలను మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నట్లు బటర్‌ఫ్లై కిచెన్ అప్లయెన్సెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రంగ రాజన్ క్రిరామ్ తెలిపారు. బటర్‌ఫ్లై నాలుగు దశాబ్దాలుగా వినూత్నమైన, మన్నికైన వంట ఉపకరణాలు, చిమ్నీలు, గ్రైండర్లు, వంట సామగ్రిని ఆవిష్కరించడంలో అగ్రగామిగా ఉందన్నారు. 2022 లో క్రాంప్టన్‌తో చేతులు కలిపామన్నారు. ఇది అధిక నాణ్యత, మన్నిక, ప్రపంచ-స్థాయి ఆర్ అండ్ డి వారసత్వానికి ప్రసిద్ధి చెందిందన్నారు. మా కస్టమర్‌ల నిజ జీవిత అవసరాలకు అనుగుణంగా సొగసైన మరియు అధునాతన వంటగది ఉత్పత్తుల కలవన్నారు.

ఆర్ వి శాస్త్రి 101 వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తాడిత, పీడిత వర్గాల జీవిత మూలాలే కథా వస్తువుగా సమాజంలో ఎన్ని సమస్యలను అక్షర రూపాన్ని ఇచ్చి కథలుగా మలిచిన మహా మనిషి రాచకొండ విశ్వనాథ శాస్త్రి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. ప్రముఖ న్యాయవాది, రచయిత ఆర్ వి శాస్త్రి 101 వ జయంతి వేడుకలు విశాఖ టీచ్ రోడ్ లోని కిర్లంపూడి దగ్గర ఘనంగా జరిగాయి. ప్రముఖ న్యాయ వాది టీమరుపాటి శ్రీరామ్మూర్తి రావిశాస్త్రి చిత్రపటంపై పుష్పగుచ్చాలు సమర్పించి అంజలి ఘటించారు. సందర్భంగా పలువురు నగర ప్రముఖులు, న్యాయవాదులు, రచయితలు పాల్గొని శాస్త్రి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. బలహీన వర్గాల జీవిత సత్యాలను తన కాలంగా చేసుకుని నిర్మాణానికి సాక్షి రచించిన రచనలు ఎప్పటికీ మరచిపోని ఒక జ్ఞాపకంగా గుర్తు చేశారు . ప్రముఖ రచయిత డాక్టర్ రము రామారావు మాట్లాడుతూ శాస్త్రి జీవితం నేటి యువత ప్రగతిలో ఓ కరదీపిక పనిచేస్తుందన్నారు. ప్రతి రచన సామాజిక చైతన్యానికి గుర్తుగా నిలుస్తోందని వివరించారు. అరు సారా కథలు, రత్నాల రాంబాబు ఇల్లు, వంటి రచనలు సజీవ శిల్పాలుగా పేర్కొన్నారు. కార్యక్రమానికి ఆర్వీశాస్త్రి జూనియర్, ప్రముఖ న్యాయవాది శిష్ట శ్రీనివాసమూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి డాక్టర్ టీవీ రమణ, శాస్త్రి గారి కుమారుడు ఉమా శాస్త్రి, విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, ఉపాధ్యక్షురాలు బివిన్ లతా, కార్యదర్శి పైలా శ్రీనివాసు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎన్వీశాస్త్రి, సీనియర్ న్యాయవాదులు ఎం రవి, గొల్ల గాని అప్పారావు, రచయితలు హీరో, ఆచార్య వెలమల సిమ్ అన్న, చీమలపాడు శేఖర్, నరసింహమూర్తి, నమ్మి నన్ని యాదవ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటార్ బి వి ఆర్ మూర్తి, ఆర్మీ శాస్త్రి జూనియర్లు, హబీబుల్లా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువత విద్యతోపాటు క్రీడలు పట్ల శ్రద్ధ చూపాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): యువత విద్యతోపాటు క్రీడలు పట్ల శ్రద్ధ చూపాలని అనకాపల్లి డి.ఎస్.పి సుబ్బరాజు అన్నారు. స్థానిక జ్యోతిక్లబ్ ఆవరణలో కొణతల వెంకట నారాయణమ్మ చేదికపై జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్, అబ్బుల్ కలాం సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను డిఎస్పి సుబ్బరాజు ప్రారంభించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు క్రీడలను అభ్యసించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో పాధించిన పతకాలు ,సర్టిఫికెట్లు విద్యా ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడతాయన్నారు. క్రీడల వలన క్రీడా స్ఫూర్తి ఆత్మస్థైర్యం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జాక్ క్లబ్ అధ్యక్షుడు బుద్ద కాళి వెర్రేశ్వరరావు, జాతీయ వెయిట్ లిఫ్టర్ ఎం ఎన్ఎస్ అప్పారావు, రాష్ట్ర బాటి బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రాడరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కేలం చంద్రశేఖర్, కొరబిల్లి సోమనాయుడు, జాతీయ బాడీ బిల్డర్ అయిలోజు క్రీనివాసరావు, అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకుడు ప్రవీణ్ కుమార్, జగన్నాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలే నిజమైన స్నేహితులు : తిప్పల.వంశి



గాజువాక, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛంద రక్తదానంలో యువత ముందుకు రావడం అభినందనీయమని 74 వ వార్డ్ కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వినర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు.పాత గాజువాకలో శ్రీలక్ష్మి ఫర్నిచర్ అధినేత టి వెంకటేశ్ జన్మదినం,మరియు స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మ బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా వంశీరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.రక్తదానం నేటి అవసరం అన్న విషయాన్ని గుర్తించి యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం గొప్ప విషయమని అన్నారు. స్నేహితుల దినోత్సవ వేడుకల్లో భాగంగా తోటి స్నేహితుడు ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం స్నేహభావానికి ప్రతిరూపం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శిరోజారాణి, ఓ మ్మిఈశ్వరి, జాన్ ప్రసాద్,చైతన్య,రవికిరణ్,దొరబాబు తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో 160 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు వంశీరెడ్డి ప్రశంసాపత్రం అందజేసి అభినందనలు తెలియజేశారు

స్మశాన వాటికకై 50 లక్షలు : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, (విశాఖ సమాచారమ్): హైందవ స్మశాన వాటిక కోసం 50 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధులను కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే శెట్టి పాల్గున్న ఈరోజు తెలియజేశారు. స్థానిక ఎమ్మార్వో వెంగుగోపాల్ మరియు విఆర్ఓ కోదేశ్వరరావు , నర్వేర్లను పెదలబుడు ఈవో, రాజ్ కుమార్, లను వెంటబెట్టుకొని ఎమ్మెల్యే స్వయంగా స్మశాన స్థలాన్ని ఈరోజు దర్శించారు.

అధికార్లను స్మశాన వాటిక నైశాల్యాన్ని గణించమని కోరారు. వారు గతంలో మూడు ఎకరాల 94 సెంట్లు ఉండేదని ప్రస్తుతం హైవే రోడ్డు వలన, ఇతర ఆక్రమణల వలన 74 సెంట్లు మాత్రమే మిగిలి ఉన్నదని తెలియజేశారు .

సంబంధిత అధికారులు అందరూ, స్మశాన వాటిక స్థలాన్ని సందర్శించి తక్షణం దీని కాంపౌండ్ వాల్ కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఎస్టిమేషన్లు వేయాలని ఇంజనీరింగ్ శాఖకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ పని నెల రోజులలో పూర్తి చేయాలని ఆయన కోరారు.

గతం లో అనేక ఎమ్మెల్యేలు వచ్చిపోయినప్పటికీ తమ సమస్యను ఎవరు పట్టించుకోలేదని, ఇతే ప్రస్తుత ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ ఆయనే స్వయంగా వచ్చి మీకేం కావాలని అడిగి స్మశాన వాటికై నిధులు మంజూరు చేయటం తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఆయన పేరు అరకులోయలో చిరస్థాయిగా నిలబడి పోతుందని స్థానిక వర్తక వ్యాపారవర్గ సంఘాలు హైందవ సోదరులు, తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నానని ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకొని పరిష్కారం పొందవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గ ప్రజల కోసం వారి సేవల కోసం తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు.

రసాబాసాగా నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ సమావేశం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబాసాగా మారింది. సమావేశం జరుగుతున్న సమయంలో 20వ వార్డు టిడిపి కౌన్సిలర్ రామరాజు తమ గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశంలో చెప్పతో కొట్టుకున్నారు. దీంతో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర దుమారం రేపింది. వైస్ చైర్మన్ అప్పలనాయుడు జోక్యం చేసుకుంటూ టిడిపి మంత్రులుగా ఉన్నప్పుడు అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయడం వల్ల ఈరోజు మీ పార్టీకి చెందిన కౌన్సిలర్ చెప్పతో కొట్టుకోవాల్సి వచ్చిందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ఈ సమయంలో టిడిపి కౌన్సిలర్ ధనిమిమధు తీవ్రస్థాయిలో వైసిపి కౌన్సిలర్లపై విరుచుకుపడ్డారు. ఈ దశలో టీడీపీ, వైసిపి కౌన్సిలర్ల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వివాదం జరిగింది. మొత్తానికి సమావేశం రసాబాసాగానే ముగిసింది.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం ప్రధాన రోడ్డు 90 అడుగుల విస్తరణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సోమవారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి పెద్ద మదుం దగ్గర నుంచి 90 అడుగుల రోడ్డు విస్తరణ చేస్తే భవన నిర్మాణాలు ఎంత వరకు తొలగిస్తారనే అంశంపై క్షుణ్ణంగా పరిశీలించారు. చాలా మంది వ్యాపారస్తులు 90 అడుగులకు అభ్యంతరం లేదని చెప్పడంతో విస్తరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి అదిలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కోఆప్షన్ సభ్యులు లగుడు స్వామి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహాశక్తి పథకాన్ని గడపగడపకు ప్రచారం చేసిన తెలుగు మహిళలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేడుకగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మహాశక్తి కార్యక్రమంను స్థానిక 82 వ వార్డులో తెలుగు మహిళలు గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ ఆదేశాలమేరకు వారు నిర్వహించారు. ముందుగాస్థానిక జివిఎంసి 82 వ వార్డులో ఉన్న పాలమాంబ అమ్మవారి గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల ను మహిళలకు వివరించారు ఈ కార్యక్రమంలో కొణతాల రత్నకుమారి, ఎన్ పద్మలత , సకల రమణమ్మ, ఆడారి మంజు, పిట్ట దేవి, కొట్టి ఉమా, మళ్ల పద్మ, కోరకుల భారతి సేనాపతి స్వరూప తదితరులు పాల్గొన్నారు

కదులుతున్న రైల్లో కానిస్టేబుల్ కాల్పులు.. నలుగురు మృతి!

కదులుతున్న రైలులో రైల్వే గార్డు కాల్పులు జరిపి కలకలం సృష్టించాడు. ఈ ఘటనలో ఒక సీనియర్ రైల్వే అధికారితో సహా మరో ముగ్గురు ప్యాసింజర్లు మృతి చెందారు. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌కు చెందిన చేతన్ సింగ్ (33) అనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ జైపూర్-ముంబై సెంట్రల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్ నుంచి 12 రౌండ్ల కాల్పులు జరిపాడు. అతని సీనియర్ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ తికారమ్ మీనాతోపాటు మరో ముగ్గురు రైల్వే ప్రయాణికులపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. కాల్పుల అనంతరం సింగ్, రైలు అలారం చైన్‌ని లాగి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. వెంటనే అప్రమత్తం అయిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన సోమవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. చేతన్ సింగ్ జరిపిన 12 రౌండ్ల కాల్పుల్లో అతని రైఫిల్‌తో పాటు ఏఎస్ఐ మీనా పిస్టల్ నుంచి కూడా కాల్పులు జరిపాడు. కాల్పులకు గల కారణం ఇంకా తెలియరాలేదు

మున్సిపాలిటీ అభివృద్ధికి 2కోట్ల నిధులు మంజూరు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 27వ వార్డు శివపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లంచాలు, పైరవీలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమా చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు ఎక్కడా అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 2కోట్లు మంజూరయ్యాయన్నారు. దీని ద్వారా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కొనేటి రామకృష్ణ, టౌన్ వైసిపి అధ్యక్షులు ఏకాశి, 27వ వార్డు ఇన్‌చార్జ్ కొణతాల వరలక్ష్మి, మున్సిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ బోటి, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాంచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, కో ఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా, లగుడు స్వామి, వైసిపి మహిళ విభాగ టౌన్ అధ్యక్షురాలు గణమ్మ, సీనియర్ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ నారాయణరావు జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర విధాన పరిషత్ మాజీ వసకులు సంస్థ మాజీ డైరెక్టర్ ,పొర్లుమ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు జన్మదిన వేడుకలు ఆదివారం అనకాపల్లి పార్టమెంట్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నారాయణరావుకు భారీ పూలమాల వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణరావు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులని అతను పార్టీకి చేసిన సేవలను మరువలేమని డాక్టర్ వృత్తి నీచేస్తూనే ప్రజా సేవకు అంకితమైన క్రమశిక్షణ గల నాయకుడని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు కొనియాడారు . కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కొట్టి రామకృష్ణ బోడి వెంకటరావు కుప్పిలి జగన్ మల్ల శివన్నారాయణ బొడ్డేడ జోగినాయుడు ,మల్ల సురేంద్ర, పొలారపు శ్రీనాథ, బొడ్డపు ప్రసాదు, ధనల విష్ణు చౌదరి కొట్టి బాలాజి సబ్బవరపు గణేష్ మల్ల గణేష్ బొడ్డేడ మురళి కాండ్రేగుల సత్యనారాయణ పాలిచెర్ల నాయుడు విల్లూరి రమణబాబు అండిబోయిన శేషు ,దూలం ప్రసాద్ బుద్ధ సోమేశ్వరరావు ,డివివి అప్పారావు, బుద్ధ భువనేశ్వరరావు కర్రి గోపి కాండ్రేగుల ముకుంద కాయిలాల గణేష్ కొమ్మర్తి నారాయణరావు బొడ్డేడ దేవయ్య పెతకంశెట్టి వెంకటరావు కొణతాల నూకు నాయుడు మల్ల శ్రీరాములు వేగి కృష్ణ కర్రి మల్లేశ్వరరావు కాయల ప్రసన్నలక్ష్మి బొశెట్టి హేమ కొట్టి ఉమా వేడుల సూర్యప్రభ కొణతాల రత్నకుమారి ముప్పన గిరిజ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ సహకరించండి

నగర మేయర్, జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విధులలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం తమ సొంత వాహనాలను వదిలి, ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం మేయర్ ఆఠిలోవలోని తమ క్యాంపు కార్యాలయం నుండి బస్సులో ప్రయాణించగా, జివిఎంసి కమిషనర్ సైకిల్ పై కార్యాలయంకు చేరి జగనన్నకు చెబుదాం పాటు వారి వారి విధులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురూ మాట్లాడుతూ కాలుష్యం నియంత్రణ మన సామాజిక బాధ్యతని నగరంలో వాయు, శబ్ద కాలుష్యం పెరిగిపోయిందని వాటి నియంత్రణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, నగరంలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల యజమాన్యాలు వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను వారి సిబ్బంది ఉపయోగించేలా చూడాలన్నారు. తద్వారా విశాఖనగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దగలమన్నారు. కాలుష్య నియంత్రణ లో భాగంగా సాధ్యమైనంతవరకు విద్యుత్ వాహనాలను ఉపయోగించాలన్నారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసి విశేష కృషి చేస్తుందని, మొక్కలు పెంపకం మొదలైనవి చేపట్టడం జరుగుతుందన్నారు.

మహా విశాఖలో నూతన వేదిక ఆవిర్భావం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖనగరం లో గ్రేటర్ విశాఖపట్నం సిటిజన్స్ ఫోరమ్ అన్న పేరుతో ఒక నూతన సంస్థ ఆవిర్భావం జరిగింది.

ద్వారకానగర్ లోని విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సైనిక అధికారి కల్నల్ ఎ. కె. సుబ్బారావు గారు సంస్థ బ్యానర్ ను మరియు లోగో ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కల్నల్ సుబ్బారావు గారు ప్రసంగిస్తూ మహా విశాఖపట్నం లో ప్రధాన మరియు విస్తృత ప్రయోజనాల ప్రజా సమస్యల పరిష్కారం నకు కృషి చేయడానికి ఇటువంటి వేదిక అవశ్యకత ను వివరించారు. ఈ గ్రేటర్ విశాఖపట్నం సిటిజన్స్ ఫోరమ్ ఒక నిర్దిష్ట పంధాలో ఆయా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి అధికార యంత్రాంగం పై ఒత్తిడి తీసుకుచ్చేలా సంస్థ ఎదగాలని సూచించారు. రాబోయే రోజుల్లో సంస్థ ను మరింత విస్తరించేలా ఆయా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

అనంతరం విశాఖ నగరం లోని పర్యావరణ పరిరక్షణ కు అనునిత్యం శ్రమిస్తున్న పర్యావరణ కాంపైనర్ శ్రీ సోహన్ అట్టంగడి మాట్లాడుతూ ఈ నగరంలో ప్రభుత్వ యంత్రాంగం పర్యావరణ కు విఘాతం కలిగించే పలు కార్యక్రమాలు చేపడుతుండం పై ఆవేదన వెలిబుచ్చారు. వాటిపై ఈ సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కాలుష్య నియంత్రణ కు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

తొలుత సంస్థ కన్వినర్ తురగా వేంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ ఆవిర్భావానికి ఉన్న ప్రధాన్యత ను వివరించారు. విశాఖపట్నం లో ఎంతోమంది మేధావులు, నమాజ ఆలోచనపరులు ఉన్నారని అంటూ విశాఖపట్నం ప్రస్తుత పరిస్థితుల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్త పరుస్తున్నారని అన్నారు. అటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో ఈ సంస్థ ఆవిర్భావం ఏర్పాటు చేసామని తెలిపారు.

పెదవ నగర ప్రముఖులు నండూరి రామకృష్ణ, ముళ్లపూడి కోటేశ్వరరావు, కే. కామరాజు, కేప్టన్ కళి ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఇటువంటి ఒక సంస్థ నెలకొల్పడం ద్వారా ఆయా ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని అన్నారు. దీని ఆవశ్యకత ను గుర్తించి అందరూ ఈ సంస్థ కు తోడ్పాటు అందించాలని కోరారు.

అనంతరం కల్నల్ ఎ. కే. సుబ్బారావు అధ్యక్షత ఒక అదహాక్ కమిటి ఏర్పడింది. ఈ కమిటీలో శ్రీ సోహన్ అట్టంగడి, ముళ్లపూడి కోటేశ్వరరావు, నండూరి రామకృష్ణ, కే. కామరాజ్, కేప్టన్ కళి ప్రసాద్, ఎన్. వి. సుబ్రహ్మణ్యం, అట్టూరి రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

సంస్థ కన్వినర్ గా టి. వి. నాగేశ్వరరావు వ్యవరిస్తున్నారు.

ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అందరి అభిప్రాయాల మేరకు ఈ క్రింద విధంగా నిర్ణయించడం జరిగింది.

1. సంస్థ ను అన్ని ప్రాంతల్లో విస్తరించే విధంగా కమిటీ ని త్వరలో విస్తుత పరుస్తారు.
2. ఆగస్టు నెలలో పర్యావరణ అంశంపై ఒక ప్రత్యేక మరియు విస్తృత కార్యక్రమం చేపట్టాలి.
3. సంస్థ ఆవిర్భావం నమాచారాన్ని అన్ని గ్రూపులకు మరియు పత్రికామఖంగా తెలియపరచాలి.
4. సంస్థ చేపట్టబోయే కార్యక్రమాలపై తదుపరి సంస్థ కార్యవర్గ సమావేశం లో నిర్ణయిస్తారు.
5. ఈ సంస్థ ప్రస్తుతం విశాఖపట్నం లో నడుస్తున్న ఇతర సంస్థలతో అవినాభావ సంభంధాలు కలిగి ఉండి విశాఖపట్నం విస్తృత ప్రయోజనాల మేరకు కృషి చేయాలి.

వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు శ్రీ అర్వీఆర్ ప్రసాద్, కేప్టన్ ఎస్. విశ్వనాధం, ఎం. శ్రీకాంత్, డి. విల్. ఎన్. రాజు, డా. పి. ఎస్. చక్రవర్తి, ఆర్. శంకర్ శర్మ, తదితరులు ఉన్నారు.

స్పందన ఫిర్యాదుల పేర్ల అలసత్వం వద్దు

నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించారు. భూసంబంధిత సమస్యలు, పాసు పుస్తకాలు తదితర వాటిపై ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు వంటల పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్ స్నేహ మాసోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం రింగ్ రోడ్డు లోనున్న పెంటకోట కన్వెన్షన్ లో ఆదివారం మహిళలకు వంటల పోటీలు, పిల్లలకు క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేళ్ల లక్ష్మీనారాయణరావు దంపతులు పోటీలకు జడ్జీలుగా వ్యవహరించారు, పోటీల కన్వినర్ కాండ్రేగుల అరుణ్ కుమారి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట నరసింగరావు,క్లబ్ ప్రైవేట్ పి ఎస్ అప్పారావు, క్లబ్ అధ్యక్షులు బి ఎస్ ఎం కె జోగు నాయుడు, కార్యదర్శి పెంటకోట ప్రభాకర్, కోశాధికారి బర్రికాన శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి బుద్ధ శివ,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో యాక్సిడెంట్..

వివాహిత మృతి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక సమీపంలో నాతయ్య పాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్య భర్తలను లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో దారుణ అప్పర్ల అనే 26 సంవత్సరాల మహిళ మృతి చెందింది. ఆమె భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గాజువాక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని కేజహెచ్కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కమిషన్ ఆఫీస్ ఎదుట 'వీర మహిళల' నిరసన.. పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ..

గుంటూరు: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మహిళా కమిషన్ వైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ జనసేన వీర మహిళలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఏపీ మహిళా కమిషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. పోలీసులు వారిని అడ్డుకొని అరెస్ట్ చేసి, స్టేషన్‌కు తరలించారు. పవన్‌పై వాసిరెడ్డి పద్మ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన కార్యకర్తలు మహిళా కమిషన్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకోగా, ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పలువురు మహిళా పోలీసులను తోసుకుంటూ వెళ్లి కమిషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ మరోసారి తోపులాట జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ జనసేన మహిళలు కార్యాలయం వెలుపల బైఠాయించగా, పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, పవన్ కళ్యాణ్ నటించిన ప్రేమకథా చిత్రాలే టీనేజ్, మహిళల అభ్యున్నతికి కారణమని ఏపీ మహిళా కమిషన్ వైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఈ నెల 27న జనసేనానిపై విమర్శలు చేశారు. ఏపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకే పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇలా వాసిరెడ్డి పద్మ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జనసేన వీర మహిళలు ఈ రోజు మహిళా కమిషన్‌కు ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన చేపట్టారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో రూఫ్ ప్లాజాలు, సిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రస్తుత అవసరాలు, ప్రయాణికుల ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా 'అమృత్ భారత్ స్టేషన్' పథకంలో అనకాపల్లి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ రైల్వే శాఖకు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అన్ని వర్గాల వినియోగదారుల సూచనలు, సలహాలతో రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎంకు సోమవారం ఆయన ట్విట్టర్, ఈ మెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపారు. అనంతరం వెంకటరమణ విలేఖర్లతో మాట్లాడుతూ దీర్ఘకాలిక దృష్టి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతర ప్రాతిపదికన ఆధునికీకరించేక్రమంలో అనకాపల్లి రైల్వే శాఖ స్టేషన్‌ను 'అమృత్ భారత్ స్టేషన్' పథకంలో కేంద్ర ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. స్టేషన్‌లో రూఫ్ ప్లాజాలు, సిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలని, స్టేషన్ అభివృద్ధి మాస్టర్‌ప్లాన్‌ను ఎప్పటికప్పుడు తాజా పరచాలని, వివిధ గ్రేడ్‌లు గల వెయిటింగ్ హాళ్లు, రిజర్వింగ్ రూములు, ఇతర గదులు, మంచి ఫలహారశాలలు ఆచరణీయమైన రిజిస్టర్ షాపులు, ఉన్నత శ్రేణి స్టాల్‌పాలు (760-840 ఎం.ఎం.) ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశాలంగా రోడ్ల విస్తరణ, అవాంఛిత నిర్మాణాలను తొలగించాలని, పాదచారుల మార్గాలు, ప్రణాళికా బద్ధమైన పార్కింగ్ ప్రాంతాలు, లైటింగ్ నెలకొల్పాలని, ప్రయాణికుల సమస్యల పరిష్కార కేంద్రాల వివరాలు, సూచికలు, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆదాయ ప్రాతిపదిక న మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని, రైల్వే బోర్డు మార్గదర్శకాల మేరకు దివ్యాంగులకు ప్రత్యేక టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు, స్టేషన్ పరిధిలోని ఉద్యోగులకు ప్రత్యేక పార్కింగ్, విశ్రాంతి గదులు నెలకొల్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వే స్టేషన్‌లో దాదాపు 600 మీటర్ల పొడవున విశాలమైన ఫ్లాట్ ఫారాలు, 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ వంతెనలు, లిఫ్టు సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతోపాటు దానిని సౌందర్యంగా రూపొందించిన కవరింగ్ కప్పాలన్నారు. ప్రయాణికులకు ఇంటర్నెట్ వైఫై సదుపాయం, మెరుగైన సేవల కోసం 5జి టవర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. స్టేషన్‌లోని వెయిటింగ్, రిజర్వింగ్ రూములు, ప్లాట్‌ఫారాల్లో ప్రస్తుత కాలానుగుణంగా సౌకర్యవంతమైన, కొత్త డిజైన్, ఫర్నిచరను సమకూర్చాలని, దశలవారీగా పాత మల్టీ-డిజైన్ ఫర్నిచరను తొలగించాలని, పబ్లిక్ అనౌన్స్ మెంట్ సిస్టమ్స్ నాణ్యతను మెరుగుపరచాలని, ఫుట్‌ఫాల్‌తో సంబంధం లేకుండా ఎస్ఎస్‌జి/1-4, ఎస్‌జి/1-2 కేటగిరీ స్టేషన్‌లలో ఎస్కలేటర్లను ఏర్పాటు చేయాలని, స్టేషన్ మీదుగా వెళ్లే రైల్వే ప్రయాణికుల కోసం కనీసం రెండు స్టేషన్ నేమ్ బోర్డులు ఎలెవేటెడ్ ఆధారితంగా ఉండాలన్నారు. సర్క్యులేటింగ్ ఏరియా సరిహద్దు గోడ స్టేషన్ వెలుపలి నుండి పీక్షణను నిరోధించకూడదని, ఐరన్/స్టీల్ గ్రిల్ స్క్రీనింగ్ ద్వారా యాక్సెస్ నియంత్రించాలన్నారు. కేబుల్స్ సౌందర్యంగా రూపొందించబడిన వాహకాల్ కప్పబడి ఉంచాలని, భవిష్యత్ కేబుల్‌లకు కూడా సదుపాయం కల్పించాలని, మాస్టర్ ప్లాన్ పార్కింగ్ ప్లాజా, స్టోరేజ్, హ్యాండ్లింగ్ సౌకర్యాల మొదలగు వాటి కోసం స్థలాన్ని గుర్తించాలన్నారు. ఎస్కలేటర్ లాంజ్‌లు, చిన్న వ్యాపార సముదాయాల కోసం స్థలాలు కూడా సమకూర్చాలన్నారు. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి ల్యాండ్‌స్కేపింగ్, గ్రీన్ స్కాల్‌లు, స్థానిక కళ, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని, స్టేషన్ రెండవ ముఖద్వారాన్ని అభివృద్ధి పరచాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు వెంకటరమణ ఆ వినతిపత్రంలో కోరారు. కాగా అనకాపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రజలు తమ సూచనలను ఆగస్టు 3లోగా Akp.bzascr @gmail.comకు ఈ-మెయిల్, NaaStationAnakpalle_ABSSకు హ్యాష్‌ట్యాగ్‌ను జతచేయవచ్చని ఆయన తెలిపారు.

పుట 14

మంచి పనితీరు కనబరచిన వారికే ప్రశంసా పత్రాలు

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, కార్యక్రమాల అమలులో మంచి ప్రతిభ, పనితీరు కనబరచి నిర్దేశిత లక్ష్యాలు సాధించిన వారికే ప్రశంసాపత్రాల కోసం సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. గతంలో ప్రశంసాపత్రాల కోసం స్థలాన్ని గుర్తించాలన్నారు. ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, చిన్న వ్యాపార సముదాయాల కోసం స్థలాలు కూడా సమకూర్చాలన్నారు. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడానికి ల్యాండ్‌స్కేపింగ్, గ్రీన్ స్కాల్‌లు, స్థానిక కళ, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని, స్టేషన్ రెండవ ముఖద్వారాన్ని అభివృద్ధి పరచాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు వెంకటరమణ ఆ వినతిపత్రంలో కోరారు. కాగా అనకాపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రజలు తమ సూచనలను ఆగస్టు 3లోగా Akp.bzascr @gmail.comకు ఈ-మెయిల్, NaaStationAnakpalle_ABSSకు హ్యాష్‌ట్యాగ్‌ను జతచేయవచ్చని ఆయన తెలిపారు.

పుట 14

కాకినాడలో స్పందనకు 378 అర్జీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన వినతులను సత్వరం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్ల..జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో కె.శ్రీధర్ రెడ్డి, టిని, ఎస్సి కార్పొరేషన్ల ఈడీలు ఎస్.వి.ఎస్ నుబుల్కి, డీఎస్ నుసితీటి కెవెన్‌ఈఓడ్ ఎస్టీసీ కె.మనోరమలతో కలిసి హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, పరిష్కరించవలసిందిగా ఆయా శాఖల అధికారులను కలెక్టరు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాల తదితరాలకు సంబంధించి మొత్తం-378 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్ల మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో అందిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించే విధంగా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యకి సంబంధించిన ఫోటోలను పరిష్కార నివేదికకు జత చేయాలని కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యలు వామపక్షపార్టీలు ఖండన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై ఏది లాభం అయితే అది చేస్తామని ప్లాంట్ అమ్మకపు చర్యలను బలపర్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యలను విశాఖ జిల్లా వామపక్ష పార్టీలు ఖండించాయి. అదేవిధంగా వాల్తేరు డివిజన్‌తో కూడిన రైల్వేజోన్, విభజన హామీలు బిజెపి ప్రభుత్వం అమలు చేయకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని వామపక్షపార్టీల నాయకులు హెచ్చరించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వేజోన్, విభజన హామీలు, ప్రభుత్వ భూముల రక్షణ, అదానీ గంగవరం పోర్టు కార్మికులకు బిజెపి చేస్తున్న ద్రోహాన్ని ఎండగడుతూ సిపిఎం, సిపిఐ, ఎం సిపిఐ యు యు, సిపిఐఎంఎల్ ప్రజాపోరు వంటి వామపక్షపార్టీల ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డా?వి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.సైదిరాజులు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మే చర్యలు వెనుక్కుతీసుకోవాలని, అదానీతో కేంద్ర బిజెపి నేర్యాల కుమ్మక్కయి స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తికి తీవ్ర ఆటంకాలు సృష్టిస్తున్నది. గంగవరం పోర్టులోకి ప్లాంట్‌కి సంబంధించిన కొకింగ్ కోల్ దిగుమతి చేయకపోవడం, దిగుమతి అయిన బొగ్గును నకలంలో ప్లాంట్‌కి చేరవేయడం లేదు. కుటపూరితంగానే బిజేపీ అదానీతో కలిసి ఈ దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందన్నారు. గంగవరం పోర్టు నుండి అదానీని గెంటి వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని 1100 ఏకరాల భూమిని ఇచ్చినందుకు ప్లాంట్ కి సముచిత భాగస్వామ్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేసారు. బిజేపీ ప్లాంట్‌ని దివాల తీపించే చర్యలు విడనాడాలని, అమ్మకపు చర్యలు ఉపసంహరిచి అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చాలని డిమాండ్ చేసారు.

బిజేపీ నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వర, బిజెపి నాయకులు కపట నాటకాలు, అబద్దాలు ఆపి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు నిలబడాలని, విశాఖ రైల్వేజోన్ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని, అవసరమైన నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. విశాఖ మెట్రోరైలు, గిరిజన యూనివర్సిటీ, ఉత్తరాంధ్ర వెనుకబాటు జిల్లాలకు బుధిల్‌ఖండ్ తరహా ప్యాకేజ్ ఏమయ్యాయని ప్రశ్నించారు.

విశాఖపోర్టుట్రస్టు భూములను కేంద్రం రహేజా సంస్థకు మాల్‌కు కారుచౌకగా కట్టబెడితే దానిని రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుకోకుండా శంఖుస్థాపనకు రావడాన్ని దుయ్యబట్టారు. బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు మోకాలొడ్డి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టడాన్ని తప్పుపట్టారు.

ఎంసిపిఐ యు నాయకులు కె.శంకరరావు, సిపిఐఎంఎల్ ప్రజాపోరు కె.దేవ, సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎస్.కె.రహ్మాన్, ఎ.వివిమల, కె.కుమారి, పి చంద్రశేఖర్, ఎం.నుబ్బారావు, యుఎస్ఎన్.రాజు, యు నాగరాజు, కె సత్యనారాయణ, సి ఎస్ క్షేత్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 53 ఫిర్యాదులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ డా. సి.హెచ్. త్రివిక్రమ వర్మ ఐపిఎస్., ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ స్పందన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్, డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, ఏ.డి.సి.పి(ఎడ్మిన్) ఎం.ఆర్.కే రాజు, లీగల్ అడ్వైజర్ పి.వి రామకృష్ణతో కలిసి నగర పోలీసు అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

జరిగిన స్పందన కార్యక్రమానికి 53 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేసినారు. సి.పి గారు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 06-8-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమోనీ

9393949345, 8074541283

Compli

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385.